
ప్రజాశక్తి

శనివారం 31 ఆగస్టు 2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు







జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడి

ఫిషింగ్ హార్బర్ ప్రధాని ప్రారంభం..!

మత్స్యకారుల చిరకాల కల సాకారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా తీర ప్రాంత మత్స్యకారుల చిరకాల కోరిక ఎన్నో ఏళ్ల నుంచి ఊగిలాసగాడుతోన్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. శుక్రవారం ప్రధాని మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో పాల్గొన్న సభ నుంచి వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన భవన్ నుంచి మంత్రులు, ఎంఎల్‌ఎలు పాల్గొన్నారు. కలెక్టర్ ఒ ఆనంద్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రారంభం అనంతరం కావలి శాసన సభ్యులు డి వెంకటకష్ణారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, నూతన శకానికి నాంది పలికిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రు లకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవా దాలన్నారు. మత్స్యకారులు వేటకు సుదూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా వలసలు నివారిస్తూ, స్థానికంగానే చేపల వేట సాగించేందుకు ఇన్నాళ్లుగా పడుతున్న ఇబ్బందులు నేటితో ముగిశాయన్నారు. కావలి నియోజకవర్గానికి మణిహారం లాంటి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. హార్బర్ నిర్మాణం ద్వారా సంవత్సరానికి 40 వేల టన్నుల మత్స్య సంపదను వెలికి తీయవచ్చునన్నారు. ▶ 2లో

ఫిషింగ్ హార్బర్ ప్రధాని ప్రారంభం..!

మొదటి పేజీ తరువాయి

హార్బర్ ఆధారిత పరిశ్రమలు త్వరలోనే వస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత్వంతో రామాయపట్నం పోర్టు నిర్మాణం, ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణం తో కావలి నియోజకవర్గం త్వరలోనే పారిశ్రామిక వాడగా అవతరిస్తుందన్నారు. కలెక్టర్ ఒ .ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలోని బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో రూ 288.8 కోట్ల వ్యయం తో 76.89 ఎకరాల్లో నిర్మించిన ఫిషింగ్ హార్బర్ ను భారత ప్రధాని జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా స్థానికంగా ఉన్న మత్స్యకారులు జాయిన్ లయబిలిటీ గ్రూప్ గా ఏర్పడితే, కేవలం 10 శాతం లబ్ధిదారులు భరించేలా మిగిలిన మొత్తం బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో 40% సబ్సిడీ ఉంటుందన్నారు. దీనిద్వారా మేకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని తీర ప్రాంతంలో ఉన్న తొమ్మిది మండలాల మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 36 మంది మత్స్యకారులు మాత్రమే తమ ఆసక్తిని వ్యక్తం చేశారన్నారు. గతంలో అనుభవం లేకపోవడంతో మత్స్యకారులు భయపడుతున్నారని, వారు అపోహలు వీడి ముందుకు వస్తే అందరికీ అందించడానికి సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా బయటివారు ఫిషింగ్ చేయకుండా స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులతోనే ఫిషింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , జాయింట్ కలెక్టర్ కె.కార్తిక్ , మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, జువ్వలదిన్నె సర్పంచ్ అంకమ్మ, బోగోలు జడ్పీటిసి సులోచనమ్మ, వందలాది మత్స్యకారులు పాల్గొన్నారు.



లింగసముద్రం మండలంలో..

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి ఉలవపాడు : క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉలవపాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉలవపాడు ఎస్సై కే. అంకమ్మ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్ లో క్లీన్ అండ్ గ్రీన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంకమ్మ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటించి తమ వంతు పరివారాన్ని పరీక్షించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం : మండలంలోని పెద్దపవని గ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వనం- మనం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.పర్యావరణం పరిరక్షించుటకు అందరూ సమిష్టిగా కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మొక్కల్ని నాటడమే కాకుండా వాటిని బతికిస్తే అవి మన జీవిత కాలాన్ని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోట స్నేహలత,పార్టీ నాయకులు షేక్ రఫీ,షేక్ కరిముల్లా,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

తోటపల్లిగూడూరు : పర్యావరణాన్ని పరిరక్షేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని ఎస్ఐ జి. వీరేంద్రబాబు సూచించారు. ఎస్పి ఆదేశాల మేరకు శుక్రవారం తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్లో వన మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఎస్ వీరేంద్ర బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు శ్రీనివాసులు రెడ్డి (చిన బాబిరెడ్డి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రతలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. వనాలు పెంచే ఉద్దే శంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్నే వనమహోత్సవం అంటారని తెలిపారు. అంతేకాకుండా మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లని చెప్పారు

నగర వనాల అభివృద్ధికి ప్రణాళికలు

మంత్రి పొంగూరు నారాయణ



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు

రానున్న ఐదేళ్లలో జిల్లాలోని 6 నగర వనాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరులోని నగరవనంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అటవీశాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వనమహొత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హాజరుకాగా, జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకర్ల సురేష్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ పాల్గొన్నారు. వనమహోత్సవంలో భాగంగా నగరవనంలో మంత్రి, శాసనసభ్యులు , అధికారులు మొక్కలు నాటారు. అనంతరం నగరవనం ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. నగర వనానికి విచ్చేసిన పిల్లలతో, విద్యార్థులతో మంత్రి నారాయణ కాసేపు సరదా సరదాగా గడిపారు. మంత్రి నారాయణతో కలిసి సెల్ఫీలు దిగేందుకు పిల్లలు, పెద్దలు పోటీ పడ్డారు. విద్యార్థుల కోరిక మేరకు మంత్రి నారాయణ వారందరికి ఇచ్చిన టోపీలపై ఆటోగ్రాఫ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014 నుంచి 2019 సమయంలో నగర వనాన్ని తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రారంభించామన్నారు. మనిషి బతకాలంటే నీరు, చెట్లు ఎంతో అవసరమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో చెట్ల పాత్ర చాలా ఉందన్నారు

వారంరోజుల్లోనే ప్రారంభిస్తాం :ఎంఎల్ఏ శ్రీధర్‌రెడ్డి

ప్రజలందరూ కూడా ఈ పార్కును పిల్లలతో సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని , మరో వారం రోజుల్లో మంత్రి నారాయణ చేతుల మీదుగా నగరవనం ప్రారంభోత్సవానికి చర్యలు చేపట్టనున్నట్లు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో వనమహోత్సవం అట్టహసంగా జరిగిందన్నారు. నగరవనం 330 ఎకరాల్లో గత టిడిపి ప్రభుత్వంలో మంత్రి నారాయణ ఆదేశాలతో ఏర్పాటు చేశామన్నారు. ఇంకా ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్ పాల్గొని మాట్లాడారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు : ఎలాంటి అనుమతులు లేకుండా గుడ్లూరు పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకుని ఇసుకను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు గుడ్లూరు సమీపంలో ఉన్న ఉప్పుటేరు రేవులో ఇసుకని లోడ్ చేసుకొని తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో స్థానిక శివాలయం దగ్గర మాటు వేసి పోలీసులు కావలికి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్న ఇసుకలోడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

లింగసముద్రం :మండలంలోని అన్నెబోయి ఎనపల్లి మన్నేరులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని శుక్రవారం సాయంత్రం సమాచారం రావడంతో ఎస్సై మహమ్మద్ సుభాని అక్కడకు చేరుకొని రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. తన సిబ్బంది సహకారంతో రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లపై కేసు నమోదు చేయడం జరిగింది.

పింఛన్‌దారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కందుకూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ దారుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని సెప్టెంబర్ నెలలో ఇవ్వవలసిన "యన్ టి ఆర్ భరోసా పెన్షన్" మొత్తాన్ని సెప్టెంబర్ 1 తారీఖున ఆదివారం వచ్చినందున ఆగస్టు 31 శనివారం ఇవ్వాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ పరిణామమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల అవసరాలు , సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని ప్రజాపరిపాలన కొనసాగిస్తుందని చెప్పడానికి "యన్ టి ఆర్ భరోసా పెన్షన్" పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకోవడమే చక్కటి ఉదాహరణ అని మోషే మీడియాకు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019 - 2024 మధ్యకాలంలో ప్రజల అవసరాలు , సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని ఏనాడు ప్రజా పరిపాలన కొనసాగించలేదని , ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పేద ప్రజల రక్తాన్ని జలగలాగా పీల్చుకు తాగారని మోషే ఘాటుగా విమర్శించారు.

శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు



కందుకూరు నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీ సమావేశం స్థానిక కోటారెడ్డి భవన్లో ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ పార్టీ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని ప్రతి కార్యకర్త నడుం బిగించి కార్యక్రమం జయప్రదానికి కషి చేయాలని అందుకు పార్టీ శాఖలు సమావేశం నిర్వహించి కార్యకర్తలను ఉత్సాహపరచాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రజాసంఘాలు సమావేశం నిర్వహించి పార్టీనీ నియోజకవర్గంలో అభివద్ధి పథంలో నడిపించాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 1 తేదీ నుండి 6 తేదీలోపు సమస్యల పైన నిరసన కార్యక్రమం చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ సహకార దర్శి పి మాలకొండయ్య, నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, ఎస్కే హుస్సేన్, కొండయ్య, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, బాల బ్రహ్మాచారి, నరసయ్య, మాధవ, జె .రమణయ్య, యు మాధవరావు ఉన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు కందుకూరు పురపాలక సంఘ పరిధిలో "ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు" పథకములో భాగముగా 6,224 మంది పింఛనుదారులకు 31తేది ఉదయము 6.00 గంటల నుండి లబ్దిదారుల ఇంటివద్దనే సంబంధిత వార్డు సచివాలయ సిబ్బందిచే పింఛను మొత్తము పంపిణీ చేయబడునని మున్సిపల్ అధికారులు తెలిపారు.

ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయం కషి మానసిక వికలాంగుల పిల్లల పాఠశాల నందు పొడపాటి చక్రి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు మూడు పూట్ల భోజన ఏర్పాటు చేశారు. ఇలా పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరమని , ప్రతి ఒక్కరు తమ జీవితంలో ముఖ్యమైన సందర్భాలకు సేవా కార్యక్రమాలు చేయా ల్వాల్సిందిగా చక్రి కోరారు.

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ప్రారంభమె య్యాయి. పార్టీ రాష్ట్ర నాయకత్వం వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం అయ్యాయని సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. శుక్రవారంనగరంలోని రాజరాజేశ్వరి గుడిలో పవన్ కళ్యాణ్ కుటుంబం అష్టైశ్వర్య ఆరోగ్య బలాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు గునుకుల కిషోర్ ,లాయర్ శ్రీరామ్ ,సుజయబాబు ఉన్నారు.

మహేంద్రనాయక్‌కు అభినందనలు

కందుకూరు : కందుకూరు రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మహేంద్ర నాయక్‌ని శుక్రవారం టిడిపి ఎస్సీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య ఉన్నారు.

పారదర్శకంగా మహిళా సంరక్ష కార్యదర్శుల బదిలీలు

ప్రజాశక్తి-నెల్లూరుగ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించామని ఎస్పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పి కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీల ప్రక్రియ చేపట్టారు. వికలాంగులు, మ్యూచువల్ ,స్పౌజ్, మెంటల్లీ రిటార్డెడ్ పిల్లలకు కలిగిన ఉద్యోగులకు, వైద్య కారణాలు , ఒంటరి మహిళలు, వితంతు ఉద్యోగులకు ఇతరత్రా కారణాలతో బదిలీలలకు దరఖాస్తు చేసుకున్న 165 మంది గ్రామ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీ ప్రక్రియలో పాల్గొన్నారు. ముందుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఖాళీలను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేసి ర్యాంక్ ప్రకారం నిబంధనలు అనుసరించి బదిలీ ప్రక్రియ కొనసాగించారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నియమనిబంధనల ప్రకారం ఉన్నతాధి కారుల పర్యవేక్షణలో పారదర్శ కతతో, నిబంధనలను ప్రామాణికంగా తీసుకొని బదిలీలు చేశారు. స్థానికత్వాన్ని ఆధారంగా చేసుకోని మహిళా పోలీసులు కోరుకున్న సచివాలయానికే ఖాళీల ఆధారంగా స్థాన చలనం కలిగించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య ,ఏ విభాగం సూపరింటెండెంట్, ఇతర అధికారులు, సంబంధిత డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న ఎస్పి

ఎస్పి కార్యాలయంలో వనమహోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రభుత్వం ఆశయసాధనలో భాగంగా, "వనమహోత్సవం-2024" అనే కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణంలో ఎస్పి జి.కృష్ణకాంత్ మొక్కలను నాటారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్పి కార్యాలయం, క్యాంప్ ఆఫీస్, ఎస్‌బి, గెస్ట్ హౌస్ ప్రాంతాలల్లో మొక్కలు నాటారు. ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ ల యందు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించి, పోలీసు అధికారులు, సిబ్బంది సుమారు 500 పైగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసు శాఖకు చెందిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ౦

కృష్ణపట్నం పోర్టు

కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ వెంటనే పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నగరంలోని డాక్టరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పోర్టు కంటైనర్ టెర్మినల్ యథావిధిగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల పదివేల మంది ఉద్యోగుల ఉపాధిని కాపాడినట్లు అవుతుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ద్వారా జిల్లా అభివృద్ధి పరోక్షంగా తోడ్పాటునందించినట్లు అవుతుందన్నారు. నిబంధనలను అతిక్రమించి కార్యకలాపాల నిర్వహిస్తున్న అదాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. కృష్ణపట్నం పోర్ట్ అదాని చేజిక్కించుకున్న తర్వాత తమ యాజమాన్యంలోని ఇతర పోర్టులలో వ్యాపార లావాదేవీల కోసం జిల్లా ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం కృష్ణపట్నం పోర్టులో కంటైనర్లను లోడింగ్ అన్లోడింగ్ చేసే క్రేన్ల లలో మార్పులు చోటు చేసుకున్నాయని, ఐరన్ ఓర్ ని, కోల్ ని లోడింగ్, అన్లోడింగ్ చేసుకునే క్రేన్ ఏర్పాటును పరిశీలిస్తే పోర్ట్ లో కంటైనర్ల కార్యకలాపాలు ఉండవు అనేదానికి సంకేతంగా కనిపిస్తుందన్నారు. ప్రస్తుత సర్వేపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కష్ణపట్నం పోర్టులోకి వెళ్లి కంటైనర్ టెర్మినల్ ప్రాంతాన్ని సందర్శించి, అసెంబ్లీలో మాట్లాడుతూ ఆదాని కృష్ణ పట్నం పోర్ట్ కంటైనర్ కార్యకలాపాలు జరగలేదని పేర్కొన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యమైన తెలుగుదేశం పార్టీ ఆదాని మెడలు వంచి నిబంధనల ప్రకారం కృష్ణ పట్నం పోర్ట్ లో కంటైనర్ కార్యకలాపాలు తిరిగి కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదానీ యాజమాన్యం చట్టాలను తుంగలోకి తొక్కి అనుమతులు అన్నిటినీ పక్కన పారేసి కేవలం బొగ్గు బూడిద ఐరన్ ఓరు లాంటి వాటిని దిగుమతి ఎగుమతి చేస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తు చట్టాల ఉల్లంఘినకు పాల్పడుతుందన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న అదానీ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి 6800 ఎకరాల భూమిని పొంది దాదాపు అక్కడ ఉన్న 5 గ్రామాలను ఖాళీ చేయించి పోర్టు నిర్మించి నడపమని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తే దాని పక్కదారి పట్టిస్తూ ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూచి చూడనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. 8 బెర్తులను కంటైనర్ ఆపరేషన్ నిర్వహిస్తామని అనుమతులు పొంది నేడు నిర్వహించకపోగా వాటి స్థానంలో బొగ్గును దిగుమతి చేసుకొని లాభాలు పొందుతూ ఉంటే జిల్లా అధికార యంత్రాంగం ఉలుకు పలుకు లేకుండా పోవడం ఏపీ మారీ టైం బోర్డు పత్తా లేకుండా పోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ ను సాధించేంతవరకు జిల్లా అంతట పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. సమావేశం లో సిఐటియు జిల్లా నాయకులు గడ్డం అంకయ్య, ఎం. రాజా తదితరులు పాల్గొన్నారు.



వ్యర్థాలను తొలగిస్తున్న జనసేన నాయకులు

బీచ్‌లో వ్యర్థాలు తొలగింపు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కొత్త కోడూరు సముద్ర తీ రంలో శుక్రవారం జనసేన ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ఉపముఖ్యమం త్రి జనసేన పార్టీ అగ్రనేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడు కలను పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్వేపల్లి నియోజకవర్గ, జనసేన పార్టీ బాధ్యులు, బొబ్బే పల్లి సురేష్ నాయుడు, జనసేన వీర మహిళా గుమ్మినేని వాణి భవాని నాయుడు తెలిపారు. సాగర తీరం బీచ్ వద్ద పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. తీరం వద్ద పేరుకొనిపోయిన చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడమే కాకుండా ప్రత్యేక చెత్త కుండి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశ యాలతో ఆయన అడుగుజాడల్లో తాము పనిచేస్తూ పార్టీని అభివృద్ధి పథంలో తీసుకు పోతామని తెలిపా రు. కార్యక్రమంలో తోటపల్లిగూడూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు సందీప్ నాయుడు, పల్లం రాజేష్, పర్వతాల సుబ్రహ్మణ్యం, పామంజి బుచ్చిబాబు, ముత్యాల అభి, జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణమాస వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



పూజలు చేస్తున్న దృశ్యం

మండలంలోని కోడూరు పంచాయతీ మహాలక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి శ్రావణ మాస వేడుకలు వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ వేడుకలు ఉభయకర్తల ఆధ్వర్యంలో నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసా దాలు అందిస్తున్నారు.

భక్తుల సహాయ సహకారాలతో ఉభయకర్తల ప్రోత్సాహంతో వరలక్ష్మీ వ్రతం, ఇతర వేడు కలలో మహిళలను భాగస్వామ్యం చేసి శ్రావణ మాస వేడుకలు నాలుగు రోజులపాటు ఉభయకర్తలు బైనబోయిన శ్రీనివాసులు, కొంజేటి నారాయణ, బైనబోయిన రవీం ద్ర, బైనబోయిన సుధాకర్ గ్రామస్తులు సంయుక్తంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ఆలయ అర్చకులు వరప్రసాద్, గ్రామస్తులు పాల్గొ న్నారు.

తొలగించిన ఆశా వర్కర్‌ని విధుల్లోకి తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలోని పి హెచ్ సిలో గత 16 సంవత్సరాల నుంచి పనిచేస్తోన్న రావులకొల్లు గ్రామానికి చెందిన ఆశ వర్కర్ సిహెచ్. విజయమ్మను రాజకీయ వేధింపులతో తొలగించడాన్ని నిరసిస్తూ స్థానిక పి హెచ్‌సిలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుంచి ఎటువంటి ఫిర్యాదుల్లేకుండా విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ విజయమ్మను అక్రమంగా తొలగించడం దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల, స్కీమ్ వర్కర్ల పట్ల సానుకూలంగా ఉందన్నారు.


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి పెంచల నరసయ్య

కింది స్థాయిలో కొంతమంది నాయకులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పుడు చిరు ఉద్యోగులు, స్కీం వర్కర్స్ పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఎప్పుడు కూడా ఇటువంటి పరిస్థితులు లేవన్నారు. ఆశా వర్కర్స్‌ని రాజకీయ కారణాలతో తొలగించినటువంటి సందర్భాలు లేవన్నారు. మండలంలో అక్రమంగా తొలగించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. గత మూడు నెలల నుంచి స్థానిక సర్పంచి, కలెక్టర్‌ను, డిఎంహెచ్వోను, సంబంధిత అధికారులు అందరినీ కలిసి అర్జీలు ఇవ్వడం జరిగింది. ఆ గ్రామంలోని ఎక్కువమంది ప్రజలు ఈమె ఎటువంటి పొర ఎ ా ట ం చేయలేదన్నారు. సంతకాలు చేసి ఉన్నారన్నారు. రాజకీయ కక్షలతో ఎలాగైనా సరే ఆమెను తొలగించాలని పట్టుబట్టడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రాన్ని వదలడమేన్నారు.

ఇప్పటికైనా ఎంఎల్ఎ, అధికారులు స్పందించి సమస్యను సామ రస్యంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరికి మద్దతుగా రేపటినుండి ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, అంగనవాడీ, పంచాయతీ, ఇతర స్కీమ్ వర్కర్స్ అందరూ కూడా మీరు పోరాటానికి మద్దతుగా నిలబడతారన్నారు. దీనికి సిఐటియు జిల్లా కమిటీ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు పి. అరుణ, డి. మేరీ, మంజుల, ఎస్. కే. గౌసియా, వేణమ్మ ,దీపిక, మనోజ తదితరులు పాల్గొన్నారు.



















పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



ఉదయగిరిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ఆత్మకూరులో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ కొనసాగించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నిరసన తెలిపింది. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకీకృత పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాత పెన్షన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. 2004 జనవరి నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 2004 సెప్టెంబర్ 1 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు న్యూ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) అమలు చేస్తున్నాయన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న పాత పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల హక్కు అని భిక్ష కాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం ఖాతరు చేయకుండా సిపిఎస్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. పాత పెన్షన్ కావాలని గత 20 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేసిన ఫలితంగా కొన్ని రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ జిపిఎస్‌ను తెచ్చి, సిపిఎస్ కంటే మెరుగైనదని నమ్మబలికింద న్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ జిపిఎస్‌ను తిరస్కరించారని తెలిపారు. ఈ జిపిఎస్‌కి మరో రూపంగా ఉన్న యుపిఎస్‌ను కేంద్ర కేబినెట్ ఆగస్టు 22న ఆమోదించిందన్నారు. యుపిఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చని సూచన చేసిందని తెలిపారు. పాత పెన్షన్‌కు ఎక్కడా పోలికలేని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు లాభంలేని కార్పొరేట్ల షేర్ మార్కెట్‌కు మాత్రమే లాభాన్ని లేకూర్చే యుపిఎస్‌ను రద్దు చేయాలని యుటియఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్‌లోని పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్స్ వస్తున్న తరుణంలో ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేస్తూ యుపిఎస్ లాంటి అంకెల గారడీ చేసే పెన్షన్ స్కీమ్ వద్దని, పాత పెన్షన్ పునరుద్ధరించాలని నినదిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాలలో యుటియఫ్ నిరసన వ్యక్తం చేస్తుందన్నారు. అనంతరం స్థానిక డిప్యూటీ తహశీల్దార్ జహీర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర జిల్లా నాయకులు ఎడం తిరుపతయ్య, సుబ్బారెడ్డి, ఫణి రాజ్, అక్బర్, జకీర్, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూషన్ లేని పాతపెన్షన్‌ను పునరుద్ధరించాలని, యుపిఎస్ లాంటి అంకెల గారడి చేసే పెన్షన్ స్కీం వద్దని శుక్రవారం యుటిఎఫ్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు తహశీల్దారు కార్యాలయంలో డిటికి వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు, సిఐటియు రాష్ట్ర నాయకులు జివి శివప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గంగాధర్, జిల్లా మాజీ కార్యదర్శి బి.శివప్రసాద్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆత్మకూరు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.మోహన్‌రావు, ఎస్‌కె.ఖాదర్ బాషా, అనంతసాగరం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఎఎస్‌పేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వరప్రసాద్, ఖాజారహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.



డిఎస్‌పిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నూతన డిఎస్‌పి కె.వేణుగోపాల్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, సబ్ ఇన్‌స్పెక్టర్ జిలానీలను టిడిపి నాయకులు కలిసి శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి చంద్ర సుబ్బా నాయుడు, మాజీ విజయడైరీ డైరెక్టర్ గంగా శ్రీనువాసులు నాయుడు, ఆత్మకూరు తెలుగు యువత మాజీ అధ్యక్షులు చేరుకూరు తిరుపతి నాయుడు, సీతారామయ్య, దామినేని పెంచల నరసింహులు, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు పచ్చా వెంగయ్య, ఈప్ప గుంట పెంచలయ్య, ఎం.విష్ణువర్ధన్ రెడ్డి, పి.అడివి రెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి గొర్ల రవి, వడ్డెర సాధికార సమితి అధ్యక్షుడు మాల్యాద్రి టిడిపి జిల్లా మహిళ నాయకురాలు వజ్రమ్మ, కోటేశ్వరమ్మ, జుగుంట చిన్నకొండయ్య, నరేష్, కొండారెడ్డి,రంతుల్లా పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం : వంగల్లు గ్రామంలోని భీమేశ్వర స్వామి ఆలయంలో కుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, కలశ స్థాపన వంటి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పగడాల రఘురామయ్య పాల్గొన్నారు.

ఎస్ఐకు సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు

ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కె.శ్రీనివాస్ రావును జనసేన నియోజకవర్గ ఉపఇన్‌ఛార్జి డబ్బుగొట్టు నాగరాజు యాదవ్, చిన్నమాచనూరు మాజీ ఎంపిటిసిలు తమటం గురువారెడ్డి, ఇండేల ఓబుల్ రెడ్డి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జనసేన మండల యూత్ నాయకులు నాగేష్, రాజు, నగేష్ యాదవ్, వాసు, వినీత్, టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, కొమ్మి జయచంద్ర, మండవ రామ్మోహన్ పాల్గొన్నారు.

మంత్రి 'ఆనం' చిత్రపటం అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చిత్రపటాన్ని ఆయన అభిమాని దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి తహశీల్దార్ స్వప్నకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దుద్దుగుంట వెంకటరెడ్డి పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో వై.రాజేష్‌కుమార్ రెడ్డి – గీత దంపతుల కుమార్తె చిన్నారి వై.పూజ్యశ్రీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దర్గా ఆవరణంలో యాచకులకు, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతలు వై.రాజేష్ కుమార్ రెడ్డి – గీత దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారి పూజ్య శ్రీ రెడ్డికి సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, చిన్నారికి ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

నేడు పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి -వరికుంటపాడు

సామాజిక భద్రతా పెన్షన్‌లను 31వ తేదీన ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6గంటల లోపు పంపిణీ చేయాలని ఎంపిడిఓ మల్లికార్జున ఆదేశించారు. వాస్తవానికి 1వతేదీన పెన్షన్ పంపిణీ చేయవలసి ఉండగా ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాలతో కలెక్టర్ సూచనలతో 31న పెన్షన్ పంపిణీ చేయాలని తెలిపారు. క్లస్టర్ వారీగా సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ చేస్తారన్నారు. కచ్చితంగా 99 శాతం 31వ తేదీ సాయంత్రం లోపు పంపిణీ చేయాలని ఆదేశించారు. పెన్షన్ తీసుకునే వారు ఎక్కడ ఉన్నా 31న ఇళ్ళ వద్దే ఉండాలని తెలిపారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలో శనివారం జరుగు పెన్షన్ కార్యక్రమంలో మండల టిడిపి ఉమ్మడి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు బయన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పిలుపుమేరకు ఈ కార్యక్రమంలో మండలంలో ప్రతీ పంచాయతీలో నాయకులు పాల్గొని ప్రతీ గడపలో పెన్షన్‌దారులకు నగదును అందజేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం కంటే ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్‌లను ఆగస్టు 31 శనివారం రూ.4వేలు పెన్షన్ ఇచ్చేందుకు ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ప్రతి నాయకులు అధికారులుతో పాల్గొని గ్రామాలలో పండుగ వాతావరణం తీసుకురావాలన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-కావలి

మానవాళి మనుగడ సాధించాలంటే చెట్లు చాలా అవసరమని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కాలేజీ ఆవరణంలో అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. చెట్లను నాటుతామని, సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ చెట్లు విడుదల చేసే ఆక్సిజన్‌ను మనం స్వీకరిస్తున్నామని తెలిపారు. భారీగా ఆక్సిజన్, అందించే రావి, మారేడు, నేరేడు, వేప, మర్రి వంటి చెట్లను పెద్ద ఎత్తున నాటాలని పిలుపునిచ్చారు. చెట్లను దేవునికి ప్రతిరూపాలుగా భావిస్తూ మన పూర్వీకులు సంరక్షించే వారిని తెలిపారు. వాతావరణం పూర్తిగా కలుషితంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన మెజారిటీకి సరిపడా మొక్కలను రానున్న వర్షాకాలంలో నాటుతానని, మంచి ఆక్సిజన్ అందించే 30948 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఇదే కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తాను, ఈ కాలేజీ క్యాంపస్‌లో మొక్కలు నాటడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో కావలి సబ్ డివిజనల్ అటవీశాఖ అధికారి టి.ఎల్.రాజశేఖర్ బాబు, కావలి ఆర్‌డిఒ వికె శీనా నాయక్, కావలి డిఎస్‌పి వెంకట రమణ, విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయ భాస్కర రావు, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జనసేన నాయకులు పొబ్బా సాయివిఠల్, సిద్ధు, రోటరీ క్లబ్ అధ్యక్షులు స్వర్ణలత, సెక్రటరీ సలీం బేగ్, నల్లూరు రవికుమార్, బచ్చు వీరాస్వామి, జయచంద్ర నాయుడు, నేరెళ్ల శివప్రసాద్, గోపికృష్ణ, పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ వీరారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.శ్రీనివాస్, ఎం.సుశీల, అటవీ సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న ఎంఎల్ఎ వెంకటకృష్ణారెడ్డి



నివాళులర్పిస్తున్న సిపిఐ నేతలు

ఎన్‌జె వర్మకు నివాళి

ప్రజాశక్తి-కావలి

కావలి జన విజ్ఞాన వేదిక నాయకుడు ఎన్.జె.వర్మ అకాల మరణానికి చింతిస్తూ కావలి జనతాపేట స్వగృహంలో శుక్రవారం పార్థీవ దేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌జె వర్మ కమ్యూనిస్టు పార్టీలో పని చేశారని కావలిలో అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని జన విజ్ఞాన వేదికలో మరణించే వరకు కొనసాగారని, వర్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమానికి రైతుసంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, తదితరులు పాల్గొన్నారు.

పురపాలక ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి-కావలి

కావలి పురపాలక సంఘంలో పని చేస్తున్న ఉపాధ్యాయులను పని సర్దుబాటు కింద కావలి పురపాలక పరిధిలోనే సర్దుబాటు చెయ్యాలని నిరసన తెలియజేశారు. పురపాలక పాఠశాలల్లో ఇప్పటికీ పదోన్నతులు, బదిలీలు జరగక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అప్ గ్రేడషన్, పోస్టుల సాంక్షన్ కాక, జి.పి.ఎఫ్ సౌకర్యం లేక అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వెంటనే వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని సాయంత్రం పాఠశాల పూర్తి కాగానే నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెయ్యాల్ హయ్యూమ్, ఉపాధ్యాయులు శాంతకుమారి, శార్వాణి, శ్రీనివాసులు, టి.కొండారెడ్డి, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, సుమన, ఏసురత్నం, సుబ్బయ్య పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న పురపాలక ఉపాధ్యాయులు

లేఅవుట్‌లలో తనిఖీలు

ప్రజాశక్తి-సంగం : సంగంలో పలు హౌసింగ్ లే అవుట్‌లలో ఉన్న కాలనీలను విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. కాలనీలో ఇళ్ల నిర్మాణాల నాణ్యతను వారు పరిశీలించారు. ఎంత బిల్లులు చెల్లింపులు జరిగాయి. ఎంత మేర నిర్మాణాలు చేపట్టారనే దానిపై వారు విచారణ చేశారు. ఇళ్ల నిర్మాణాలలో అక్రమాలు జరిగాయా.. లేదా.. అనేదానిపై వారు ఆరా తీశారు. రెండు రోజులు పాటు మండలంలోని హౌసింగ్ లే అవుట్‌లలో తనిఖీలు నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వర్క్ అడ్జస్ట్‌మెంట్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అసంబద్ధ వర్క్ అడ్జస్ట్‌మెంట్ విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం రాష్ట్ర యుటిఎఫ్ సంఘం పిలుపు మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవ కోటేశ్వర్రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పని సర్దుబాటు ప్రక్రియలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడు తన మండలంలో పనిచేయడానికి అవకాశం ఉన్నా.. అధికారుల అలసత్వం వల్ల దాదాపు 60, 70 కిలోమీటర్ల దూరంలో పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉపాధ్యాయులు ఇచ్చిన గ్రీవెన్స్‌ను పరిష్కరించకుండా అసంబద్ధంగా పని సర్దుబాటు ప్రక్రియ చేయడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పని సర్దుబాటు ప్రక్రియను రద్దు చేసి ఉపాధ్యాయులు పనిచేస్తున్న మండలంలోని అవసరం మేరకు సర్దుబాటు చేయాలని ఇంకనూ అవసరమైతే విద్యా వాలంటీర్లతో పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ విద్యాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వివి శేషులు, ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, అసోసియేట్ అధ్యక్షులు ఎం సి.అచ్చయ్య, జిల్లా కార్యదర్శులు జి.దయాకర్, ఎం మధుసూదన్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధర్నా చేపడుతున్న యుటిఎఫ్ నాయకులు



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌కు సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రోజ్లిన్ వీడ్కోలు సభను సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తేనే వారు కలకాలం గుర్తుంచుకుంటారన్నారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సిబ్బంది ఆమెను శాలువాలు పుష్ప గుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ శాంతి, మండల విస్తరణ అధికారి కొండారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో సిఐ తనిఖీ

ప్రజాశక్తి మర్రిపాడు

సాధారణ తనిఖీలలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆత్మకూరు సిఐ గంగాధర్ సందర్శించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. త్వరలో జరుగనున్న వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి కావాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాలకు గ్రామంలో మండపం పెట్టే వారు 5మంది కమిటీగా ఏర్పడి స్థానిక ఎస్ఐకు అనుమతి పత్రం అందజేయాలని దానిని పరిశీలించి పైఅధికారులకు పంపుతారని, అనంతరం అనుమతి మంజూరు అవుతుందన్నారు. ఆయా గ్రామాల్లో బొమ్మ ఎక్కడ పెడుతున్నారు, ఎన్ని రోజులు, ఎక్కడ నిమజ్జనం చేసే వివరాలు ఇవ్వాలన్నారు. నిమజ్జనం రోజు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకుం టుందన్నారు. జిల్లా వ్యాప్తంగా డీజేలు, ఆర్కెస్ట్రా, పాట కచేరీడాన్స్‌లకు అనుమతులు లేవన్నారు. మైక్, ఎలక్ట్రిసిటీ కోసం పర్మిషన్ తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న సిఐ గంగాధర్



కుక్కల దాడిలో చుక్కలదుప్పి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

వీధి కుక్కల దాడిలో చుక్కలదుప్పి మృతి చెందిన ఘటన శుక్రవారం పడమటి నాయుడుపల్లిలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. అటవీప్రాంతం నుండి తాగునీటి దాహార్తిని తీర్చుకునేందుకు చుక్కల దుప్పి గ్రామంలోకి వచ్చింది. దుప్పి రాకను గుర్తించిన కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. గాయపడ్డ చుక్కల దుప్పి మృతి చెందింది. గమనించిన స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. తాగునీటి కోసం గ్రామాలకు వస్తున్న వన్యప్రాణులు తరచూ మృత్యువాత పడుతున్న అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులంటున్నారు.



నిరసన చేపడుతున్న యూనియన్ల నాయకులు

ఆర్‌టిసి డిపో ఎదుట నిరసన

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయగిరి ఆర్‌టిసి డిపో ఎదుట ఎపిఎస్ ఆర్‌టిసి డిపో ఎదుట ఎన్ఎంయు నాయకులు కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికుల డే అవుట్, నైట్ అవుట్ డ్యూటీ అలవెన్స్‌లను వెంటనే చెల్లించాలని తమ సమస్యలను పరిష్కారం చేయాలని ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యదర్శి రవి, ఎన్ఎంయు నాయకులు వెంకటేశ్వర్లు, ఎన్ఎంయు సెక్రెటరీ కాశీ, యూనియన్ల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

జెవివి నాయకులు జగదీష్‌వర్మ కన్నుమూత

ప్రజాశక్తి-కావలి

నందిగం జగదీశ్ వర్మ (63) బుధవారం రాత్రి హైదరాబాద్‌లో గుండెపోటుతో కన్నుమూశారు. కాగా వర్మ విద్యార్థిగా ఎస్‌ఎఫ్‌ఐ ఉద్యమంలో పాల్గొన్నారు. దాదాపు 14యేళ్ళ పాటు కావలి పట్టణ సి.పి.ఎం. టెక్నికల్ శాఖలో సిపిఎం సభ్యులుగా గతంలో పనిచేశారు. జనవిజ్ఞాన వేదికలో తుదిశ్వాశ వరకు పనిచేశారు. వామపక్ష భావాలు గల వ్యక్తి జవహర్ భారతి కాలేజీలో విద్యార్థిగా ఎస్.ఎఫ్.ఐ. ఉద్యమంలో క్రియాశీల నేత సర్ రామన్ కాలేజ్ స్థాపనలో ముఖ్యపాత్ర వహించారు. జిల్లాలో జరిగిన అక్షరాస్యత ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారన్నారు. జనవిజ్ఞాన వేదిక స్థాపన నుండి సభ్యుడు వివిధ స్థాయిలలో పనిచేసి, శాస్త్రీయ భావాల ప్రచారానికి కృషి చేశారు. నెల్లూరు హాస్పిటల్ వ్యవస్థకులు డాక్టర్ జి.విజయ కుమార్‌కు మంచి మిత్రులు, సామాజిక, మహిళా సమస్యల పరిష్కారానికి కూడా ఇతర సంస్థలతో కలిసి కృషి చేసేవారు. భార్య శ్రీదేవి, కొడుకు చైతన్య వర్మ, కూతురు అర్చన, అల్లుడు, కొడుకు కోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలలో ఉన్నారు. దీర్ఘకాలంగా షుగర్ బాధితులు. తండ్రి నారాయణవర్మ "వర్మ కాఫీ వర్క్స్" స్థాపకులు. ఆయన అభ్యుదయవాది. సైన్స్ ఉద్యమ ప్రచారంలో కీలకంగా పని చేశారు. ఆయన మృతి సైన్స్ ఉద్యమానికి తీరనిలోటు శుక్రవారం ఆయన అంత్యక్రియలు కావలిలో ఘనంగా నిర్వహించారు. ఆయన మృతికి కావలి జన విజ్ఞాన వేదిక బాధ్యులు, సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

సిపిఎం టెక్నికల్ శాఖ సంతాపం

జగదీష్ వర్మ అభ్యుదయవాది, ఆయన మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని కావలి సిపిఎం టెక్నికల్ శాఖ సభ్యులు తెలిపారు. జగదీష్ వర్మ మాజీ సిపిఎం టెక్నికల్ శాఖ సభ్యులుగా 14 సంవత్సరాలు గతంలో పని చేశారని వారు తెలిపారు. జనవిజ్ఞాన వేదికలో పనిచేశారని, ఆయన మృతికి టెక్నికల్ శాఖ సభ్యులు ఎస్.వెంకయ్య, టి.సుబ్బారామ శర్మ, కందికట్టు నారాయణ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేశారు.





జగదీష్‌వర్మ (ఫైల్‌ఫొటో), మృతదేహంపై పడి విలపిస్తున్న కుటుంబ సభ్యులు



2న పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి

2వ తేదీన నిర్వహించే డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను పట్టణంలో మూడురోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుతున్నామని ఈ వేడుకలకు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య తెలిపారు. పట్టణ అధ్యక్షుడు, కావలి ఏరియా వైద్యశాల కమిటీ డైరెక్టర్ పొబ్బాసాయి విఠల్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆలా శ్రీనాథ్, వీరమహిళ లక్ష్మీకవిత శుక్రవారం జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయన పుట్టిన రోజు వేడుకలు 31, 1, 2 తేదీలలో కావలిలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రవికుమార్, నాగరాజు, శ్రావణ్, రాజేష్, క్రిష్ణయ్య, వెంకటేశ్వర్లు, పవన్, షమీ, రమణయ్య, శ్రీనివాసులు, భాస్కర్ రావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి-కోవూరు

ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, రాష్ట్రంలో సిపిఎస్ జిపిఎస్ విధానాలు స్థానంలో పాతపెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోవూరు తాలూకా ఆఫీసు ఎదుట కోవూరు ప్రాంతీయ మండలాల కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం కోవూరు తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజావలీ మాట్లాడుతూ యుపిఎస్ విధానంలో ఉద్యోగి కాంట్రిబ్యూషన్ ప్రస్తుతం కొనసాగుతుందన్నారు. కాంట్రిబ్యూషన్ విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని షేర్ మార్కెట్లో పెట్టడం ఏ మాత్రం ఉపయోగకరం కాదని, అందువల్ల పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలియజేశారు. కేంద్రం ప్రకటించిన విధానంలో పిఆర్‌సి పెరిగినప్పుడు పెన్షన్ విధానానికి వర్తింప చేయరనీ, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న హెల్త్ కార్డు విధానం లేదని, ఉద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత ఒకేసారి మొత్తాన్ని అందించే పథకం ఈ విధానంలో లేదని అందువల్ల పాత పెన్షన్ విధానానికి సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్, వంటి పెన్షన్ పథకాలు సరితూగవని, వాటన్నిటినీ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని వారి కోరారు. కార్యక్రమంలో జిల్లా కుటుంబ సంక్షేమం కోశాధికారి జమీర్ అహ్మద్, ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి తిరుపాలు సిహెచ్ మాలకొండయ్య, ఎస్ వెంకటేశ్వర్లు, జయ ప్రకాష్, చెంచు సుబ్బయ్య, చేబ్రోలు వెంకటేశ్వర్లు, గౌస్ బాషా, తాటిపర్తి వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి , శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న యుటిఎఫ్ నాయకులు



బాలకృష్ణ అభిమానులకు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట

నందమూరి బాలకృష్ణ ఇండస్ట్రీకి వచ్చి 50 సంవత్సరాలైన సందర్భంగా బాలయ్య బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆవుల సురేష్ బాబు ఆధ్వర్యంలో కావలి డివిజన్ అధ్యక్షుడు భీమవరపు మధు, టిడిపి సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డిలను శుక్రవారం శాలువా వేసి పూలమాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ వీర అభిమానులు ఫిలిప్, అశోక్ నాయుడు, పేట శ్రీధర్, ఆదినారాయణ, వివిఆర్‌పేట వార్డు సభ్యులు బొంత సుధీర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



డిఎస్‌పికి అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఇటీవల ఆత్మకూరు డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్‌పి కె.వేణుగోపాల్‌ను ఆత్మకూరు తెలుగు తమ్ముళ్లు శుక్రవారం డిఎస్‌పిని శాలువాలతో సత్కరించి అభినందించారు. అభినందించిన వారిలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, తెలుగు యువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కాలం బుజ్జిరెడ్డి, జయకర్, మధు, తోడేటి వెంకటయ్య, మల్లి, తదితరులున్నారు.

మొక్కలు నాటిన ఎస్ఐ

ప్రజాశక్తి మర్రిపాడు : ఎస్‌పి ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్ రావు, సిబ్బంది శ్రమదానం చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న పిచ్చి మొక్కలను తీసేసి, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం ఎస్ఐ మొక్కలు నాటి నీరు పోశారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పండ్ల తోటలో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

పండ్ల తోటలతో అధిక దిగుబడిని రైతులు సాధించవచ్చని క్లస్టర్ ఎపిడి జి.గాయత్రిదేవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బిజ్జంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇస్మాయిల్ తోటను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో 200 ఎకరాల్లో పండ్ల తోటలో పెంచే లక్ష్యంతో సిబ్బంది కృషి చేయాలన్నారు. పండ్ల తోటల పెంపకాలతో రైతులకు అధిక లాభాలు పొందవచ్చని ఇప్పటికే మండలంలో 75ఎకరాలలో రైతులు పండ్లతోటలను పెంచుతున్నారన్నారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాసులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి

ప్రజాశక్తి-కోవూరు

చెట్లు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా చూడాలని కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండల కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సరిగ్గా 30 ఏళ్ళ క్రితం 1995 సెప్టెంబర్ 1న సిఎంగా ప్రమాణం చేసిన అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ పథకం ద్వారా రాష్ట్రంలో పరిశుభ్రత, పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించి చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సమతుల్యత సాధించవచ్చని ఆచరణలో అమలు చేసిన ఘనత చంద్రబాబుదేనని ముఖ్యమంత్రి దార్శనికతను కొనియాడారు. చెట్లు వనమహోత్సవ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్న సిఎం చందరబాబు నాయుడు, డిప్యూటీ సిఎం, అటవీ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్‌ను అభినందించారు. కర్నాటక రాష్ట్రంలో చెట్లు పెంచడం ద్వారా హరిత విప్లవానికి నాంది పలికిన పర్యావరణ ఉద్యమ కారిణి సాలుమరడ తిమ్మక్క స్ఫూర్తితో ఇంటికో చెట్టు పెంచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చెట్లు నరకడాన్ని ప్రతిఒక్కరూ అడ్డుకోవాలన్నారు. వృక్ష సంపద అంతరించిపోతే పీల్చేందుకు స్వచ్ఛమైన గాలి కరువై భవిష్యత్తులో భూమిపై వున్న జీవులన్నీ అంతరించిపోయే పరిస్థితి ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. చెట్లు విచక్షణా రహితంగా నరికివేస్తున్న కారణంగా భూతాపం పెరిగి పోయి ఋతువులు గతి తప్పుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత కావాలన్నారు. పర్యావరణ లక్ష్య సాధనలో భాగంగా ఇంటికో చెట్టు నాటి గ్రీన్ కోవూరు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజానీకాన్ని కోరారు.



మొక్కను నాటిన ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరులోని బాలికోన్నత పాఠశాల సందర్శన

అనంతరం జిల్లా విద్యాశాఖాధికారితో కలిసి కోవూరులోని బాలికోన్నత పాఠశాల సందర్శించారు. బాలికల హాస్టల్, హైస్కూల్ ప్రాంగణానికి ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా నిర్మించేలా ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి శివరామ కృష్ణ, జెడ్ పి సిఇఒ కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి నాగరాజు, కోవూరు ఎంపిడిఒ శ్రీహరి, తహశీల్దారు నిత్యానంద బాబా, జెడ్‌పిటిసి తుమ్మల పార్థు, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, వేగూరు సర్పంచ్, అమరావతి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంపిటిసిలు నాగరాజు, కొల్లా సుధాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కృష్ణ చైతన్య, జిల్లా టిడిపి కార్యదర్శిచేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి మైనారిటీ నాయకులు జమీర్, ఫిరోజ్, బిజెపి నాయకులు రాఘవేంద్ర, జనసేన నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 335 / 2022

M/s. Union Bank of India, Branch Office at Kothur, Rep.by its Senior Branch Manager, SPSR Nellore District. - Plaintiff

Vs

1. Saparlla Narasamma
2. Putta Venkata Ramanaiah - Defendants

Notice to 1st Defendant

Saparlla Narasamma, W/o **Masthan Reddy,** Jagadevipeta, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంకులోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే5-9-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

నేడు పింఛన్ల పంపిణీ : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా పెన్షన్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు.జిల్లాలో 3 లక్షల 10 వేల 700 మందికి 131కోట్ల 41 లక్షల 75 వేల 500 రూపాయలు పెన్షన్ అందజేయనున్నామని కలెక్టర్ తెలిపారు.99 శాతం మందికి శనివారమే అందజేస్తున్నట్లు తెలిపారు.

అద్దెషాపుల నిర్వహణకు ఉత్తమ విధానం : పొంగూరు

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని మున్సిపల్ అద్దె షాపులను ప్రస్తుత నిర్వాహకులే కొనసాగించుకునేలా ప్రభుత్వం దష్టికి సమస్యను తీసుకెళ్ళి, అతి త్వరలో ఉత్తమ విధానాన్ని అమలుచేసేలా నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో 223 షాపులను అద్దెకు కేటాయించామని, వేలం పాటల్లో షాపులు దక్కించుకున్న వారు కొంత మంది ఉంటే మరొకరు రాజకీయబలంతోనే, రౌడీయిజంతోనే వారి వద్ద నుంచి బలవంతంగా లాక్కుంటు న్నారని, ఇది మంచి పద్ధతి కాదని, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర



పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
ఆత్మకూరు నియోజకవర్గ ప్రత్యేక అనుబంధం - VIII పేజీలు
Advt Feature





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం 31 ఆగస్టు 2024

44 ఏళ్ల ప్రజా ప్రస్థానం..!

సాధారణం నుంచి సాంకేతికత వరకు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజాశక్తికి సుధ్ఘీ చరిత్ర ఉన్నప్పటిక 1981లో ప్రజాశక్తి దినపత్రికగా అవతరించింది. కాఇర్మక, క్షక, కష్టజీవులు, ఉద్యోగులకు వెన్నుదన్నుగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తి ప్రస్థానంలో 43 ఏళ్లుగా సాగింది. వామపక్ష, ప్రగతిశీల వాదులు ఎంతో ఉత్సాహం కలిగించే ప్రజాశక్తి వా పత్రిక నుంచి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రధాన పత్రికలలో ఒకటిగా నిలిచింది. ప్రజాశక్తి ప్రస్థానంలో ప్రజలతోపాటు ప్రజాశక్తి సిబ్బంది, ఉద్యోగులు కృషి ఎంతో ఉంది. ప్రజాశక్తి పత్రికకు తొలి సంపాదకులుగా మోటూరు హనుమంతరావు వ్యవహరించారు. కంపోజింగ్ నుంచి బుడి బుడి అడుగులతో ప్రాంభమైన ప్రజాశక్తి నేడు 8 ఎడిషన్లతో దిగ్విజయంగా ముందుకు సాగుతోంది. ఆధునిక యంత్రాలు, సిబ్బందికి నైపుణ్యం, నూతన భవన నిర్మాణాలతో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం చేసుకుంది. అంచెలంచలుగా సమగ్ర దినపత్రికగా, నేడు రాష్ట్రంలో ప్రజల పక్షపాతిగా ప్రజాశక్తి సాగుతోంది. నెల్లూరు జిల్లాలోని ప్రజాశక్తి ప్రస్థానం ఎంతో కీలకం. కేవలం ఒక్క విలేకరితో ప్రారంభమై నేడు అన్ని మండలాల్లో విలేకర్ల తోపాటు జిల్లా కేంద్రంలో సిబ్బంది, సబ్ ఎడిటర్లు, కంప్యూటర్లు ఏర్పాట్లు చేసుకుని నిరంతరం వార్తావాణిగా కొనసాగుతోంది. ప్రజాశక్తి ప్రజల పత్రికగా అనేక ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలిచింది. అవినీతి, అక్రమాలు, సామాజికోద్యమాలపై ఎప్పటిక ప్పుడు పరిశోధనాత్మక కథనాలు ఇస్తూ అనేక విజయాలు సాధిం చింది. జిల్లాలో జరిగే రాజకీయ మార్పులు, అవినీతి కుంభకోణాలను వెలికితీసి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది. ఎందరో ప్రజాశక్తి సిబ్బంది, ప్రకటన కర్తల సహాయ సహ కారాలతో 43 ఏళ్ల దిగ్విజయ యాత్ర కొనసాగిస్తోంది. నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ ప్రజాశక్తి నూతన ఒరవడి అందిపుచ్చుకుంటూ ప్రజలపక్షాన మరింత గట్టిగా తన వాణిని వినిపిస్తుందని ప్రజలు ఆశపడుతున్నారు.



1983 , ఏప్రిల్ 30న ప్రజాశక్తి నూతన భవనం , ఆఫ్‌సెట్ ప్రెస్‌ను ప్రారంభించిన బిటి రణదివే. ప్రక్కన పుచ్చలపల్లి సుందరరయ్య (ఫైల్)



తాడేపల్లిలో ప్రజాశక్తి ప్రధాన కార్యాలయ భవనం..

అనేక ప్రత్యేక సంచికలు

జిల్లాలో వివిధ రంగాలపై ప్రజాశక్తి అనేక ప్రత్యేక సంచికలు ప్రచురించింది. గ్రామ పంచాయతీలు, విద్య, వైద్య రంగాలు, జిల్లా సమగ్రాభివృద్ధి పై ప్రత్యేక సంచికలు వేయడం జరిగింది. పాలకుల విధానాల వల్ల జరిగే లాభనష్టాలను విశ్లేషించి సమాచారం ఇవ్వడం, ప్రజలపై మోసే భారాలను చెప్పడం కీలకంగా సాగింది. బ్యాంకులు, ఎల్ఐసి, టెలికమ్, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పోరాటాలకు సంఘీభావంగా ప్రత్యేక సంచికలు తేవడం జరిగింది.

వినాయక విగ్రహాలు తయారీ..


తయారై సిద్ధంగా ఉన్న వినాయక బొమ్మలు


బొమ్మలు తయారు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సంగం

వినాయక చవితి పండుగ వచ్చిందంటే మట్టి వినాయకుల కు ఎంతో ప్రాధాన్యం ఉండేది.దీంతో గిరాకీ బాగుండేది.కానీ నేడు ఆ స్థానాన్ని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు ఆక్రమించాయి.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని నిపుణులు, సమాజ శ్రేయస్సు కోరే స్వచ్ఛంద సంస్థలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.అయినా వాటిని వినియోగిస్తునే ఉన్నారు. వారికి అక్షర జ్ఞానం లేకపోయినా సమాజహితం కోరి గిట్టుబాటు కాకపోయినా కష్ట నష్టాలకోర్చి మట్టి వినాయక ప్రతిమల తయారీ లో ముందడుగు వేస్తున్నారు. సమాజ శ్రేయస్సే లక్ష్యంగా అరకొర ఆదాయానికే మన జిల్లాతో పాటు పక్క జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు వినాయక పండుగకు ముందే తరలించి మట్టి వినాయక విగ్రహాలనే వాడండి.. పర్యావరణాన్ని కాపాడండి అంటూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు. వారే సంగం మండలం వెంగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన కుమ్మరులు..

వాయిస్..

వెంగారెడ్డి పాలెం లో సుమారు 30 కుటుంబాలకు పైగా కుమ్మరులు కులవత్తినే నమ్ముకుని జీవిస్తున్నారు.కుండల తో పాటు వినాయక చవితి వస్తుందంటే వినాయక విగ్రహాలు తయారు చేస్తారు.రైతులు ఏకాసి నాడు ఎలా ఏరువాక సాగిస్తారో వారు ఏకాసి నుంచి మట్టి వినాయక విగ్రహాల తయారీకి శ్రీకారం చుడతారు. మట్టి లభ్యం కాకపోయినా దూర ప్రాంతాల నుండి మట్టిని కొనుగోలు చేసి మట్టి వినాయక విగ్రహాల తయారీలో నిమగ్నమవుతారు. అర అడుగు నుండి సుమారు ఒకటిన్నర అడుగు ఎత్తు ఉండే మట్టి విగ్రహాలను తయారు చేస్తారు.వీరి వద్దన్న అచ్చుల ఆధారంగా మట్టి గణపతులను తయారు చేస్తారు. సహజమైన రంగులతో సుందరంగా రంగులు వేసి అద్భుతంగా తీర్చి దిద్దుతారు.అనంతరం వినాయక చవితి పండుగకు ముందు రోజు మన జిల్లా తో పక్క జిల్లా కు తరలించి మట్టి వినాయక విగ్రహాలనే వాడండి.. పర్యావరణాన్ని కాపాడండి హితవు పలుకుతున్నారు.ఖర్చులు పెరుగుతుండటం తో వీరికి గిట్టుబాటు కావడం లేదు.అయినా వచ్చినా ఆదాయంతోనే సంతప్తి పొందుతూ కొన్ని సంవత్సరాల నుండి సంప్రదాయాన్ని వదలకుండా కొనసాగిస్తున్నారు. సుమారు 25 వేలకు పైగా మట్టి వినాయక విగ్రహాలు జిల్లా నలుమూలల కు తరలిస్తామని అన్నారు.అయితే గత రెండేళ్లు కరోనా తో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని అన్నారు. ఏ పని లేక ఎన్నో అవస్థలు పడ్డామని తెలిపారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

ఆగిన సోమశిల హైలెవల్ కెనాల్ పనులు..

..పడమటినాయుడుపల్లి రిజర్వాయర్ పనుల ఊసేలేదు..
..పరిహారం కోసం గ్రామస్తుల ఎదురు చూపులు..



ప్రజాశక్తి-మర్రిపాడు

మెట్ట ప్రాంత మండలాలకు త్రాగు సాగు నీరందించేందుకు అప్పటి ప్రభుత్వాలు ఆనం సంజీవ రెడ్డి సోమశిల హైలెవల్ కెనాల్పనులకు శంకుస్థాపనచేశారు. కానీ కొన్ని మండలాలకు సోమశిల జలాశ యం ప్రాజెక్ట్ వర ప్రసాదినిగా మారింది. నిర్ణీత గడువుకు పనులు పూర్తయి ఉంటే మెట్ట ప్రాంతవాసులకు తాగు, సాగునీటి ఎద్దడి తీరి సుభిక్షంగా ఉండేది. అయితే శిలాఫలకం వేసి సంవత్సరాలు గడిచినా ఇప్పటికి 60 శాతం పనులు పూర్తికాలేదు. మొదటి విడతలో పూర్తి కావాల్సిన రిజర్వాయర్ పనులు నిలిచిపోగా, రెండవ పేజ్ 2లో రిజర్వాయర్ పనులు జరుగుతుందడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్ల నిర్మాణాలలో భాగంగా మొదట పడమటి నాయుడు పల్లిరిజర్వాయర్ పనులు మొదలు కాక నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. భూసేకరణ సమస్య ప్రధాన అడ్డంకిగా మారిందని పనులు నిలుపుదల చేశామని చెప్పిన అధికారులు గ్రామంలోని 4రీచ్ లలో భూసేకరణ క్లీరెన్స్ పూర్తి అయిందని పరిహారం తరువాయి అని రెవిన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించి నిర్వాసితులకుతెలిపారు. సంవత్సరాలు గడుస్తున్న మొదటి రిజర్వాయర్ నిర్మాణం ఊసే లేకపోగా నేటికీ పరిహారం అందలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీలోని కుంటవెల్లి పాడు, కొత్తూరు బీసీ కాలనీ,అనంతపురం ముంపు గ్రామాలుగా ప్రకటించిన అధికారులు నిర్వాసిత గ్రామం ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదు. వారి భూములను స్వాధీనం చేసుకుని ఉపాధి అంశాన్ని వదిలేశారు. రీసెటిల్మెంట్ అండ్ రీహేబిలిటేషన్ (ఆర్ఆండ్ఆర్) ప్యాకేజీని అమలు చేయలేదు. కేవలం భూములకు సంబంధించిన పరిహారాన్నే మరిచారు.నిర్వాసిత గ్రామాల నిర్మాణం గురించి కానీ, వారి ఇళ్లు, చెట్లు, పశు సంపదకు నష్టపరిహారం పంపిణీ జరుగలేదు . పదేళ్ల క్రితం రిజర్వాయర్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేటికి పట్టించుకోకుండా ప్రభుత్వం ద్వారా గ్రామానికి వచ్చే అభివద్ధి పనులకు ఏకరువు పెట్టి అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు మండి పడుతున్నారు. ప్రస్తుతం వసతుల లేమితో సతమతమవుతున్నారు.ప్రధానంగా ముంపు గ్రామాల్లో ఇప్పటికీ నివసిస్తున్న వారి గహాలకు , పశు వుల శాలలకు, ఫలసాయం ఇస్తున్న చెట్లకు పరిహారం చెల్లించలేదు. దీనిపై గతంలో నీటి పారుదల శాఖ అధికారులు సర్వే చేసినప్పటికీ గ్రామస్థులు సంతప్తి చెందలేదు. సర్వేకూడా సక్రమంగా జరగలేదని పెదవివిరుస్తున్నారు. దీనిపై అధికారులు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.గ్రామాన్ని వదిలి నిర్వాసిత గ్రామానికి తరలిపోయేందుకు కొత్త గ్రామం నిర్మాణం, స్థలం కేటాయింపు, ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సి ఉంది. నియోజక వర్గ శాసన సభ్యులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ విషయం పై దృష్టి సారించి పడమటి నాయుడు పల్లి గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూడాలని, నిర్వాసితులు కోరుతున్నారు.

మరమ్మతులకు నోచని చేతి పంపులు

ప్రజాశక్తి-సంగం: మండలంలోని పలు పంచాయతీలలో ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ అధికారులు చేతిపంపులను ఏర్పాటు చేసి ఉన్నారు. వచ్చేది వేసవికాలం కావడంతో పశువులు, ఆవులు, గొర్రెలు, మేకలు తాగునీరు సక్రంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతామని గ్రామస్తులు వాపోతున్నారు. మండలంలోని 20 పంచాయతీలు ఉన్నాయి. వాటిలో పలు పంచాయతీలలో చేత పంపులు పనిచేయటం లేదు. మండలంలోని మర్రిపాడు వంగల్లు, జంగాల కండ్రిగ, కోలగట్ల, పెరమన శంకర వీరరాఘపురం, పడమటి పాలెం, సంగం గ్రామాలలో పనిచేయటం లేదు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఇంటింటికి జలజీవన్ మిషన్ మోటారు పాడవటంతో రోజంతా నీటి సరఫరా లేదు. దీంతో ఇలాంటి సమయా లలో చేతిపంపులు ఉంటే నీటి సమస్యలు తలెత్తదని స్థానికులు చెబుతున్నారు.



పోలీసుల తనిఖీలు



ప్రజాశక్తి-సంగం:

సరైన పత్రాలు లేకుండా తిరుగుతున్న వాహనాలకు చలానాలు విధించిన సీఐ వేమారెడ్డి వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి..సరైన పత్రాలు కలిగివుండాలి: సిఐ వేమారెడ్డి సంగం లో చోరీల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం: సీఐ వేమారెడ్డి గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలి.

జగనన్న కాలనీలు డౌటే..!

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్



కూటమి ప్రభుత్వం టిడ్కో అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యతనిస్తోంది. అంటే టిడ్కో ఇళ్లకు మోక్షం, జగనన్న కాలనీలపై నిర్లక్ష్యం అనే అనుమానాలు మొదలవుతున్నాయి. ఎపిలో జగనన్న కాలనీల పరిస్థితి ఏంటీ..? నిర్మాణాలు పూర్తయిన చోట లబ్ధిదారులు హ్యాపీ, మరి సగంలో ఉన్న నిర్మాణాలు, అసలు మొదలే కాని వాటి సంగతేంటి..? కొత్త ప్రభుత్వం వాటిని పట్టించుకుంటుందా..? ఇప్పటి వరకు జగనన్న కాలనీలపై అధికారికంగా ఎవరూ స్పందించలేదు, కనీసం ఆ పథకం పేరు మారుస్తున్నామని కూడా చెప్పలేదు. అయితే టిడ్కో ఇళ్ల కేటాయింపులు స్పీడందుకోబోతున్నాయనే వార్తలు బయటకొస్తున్నాయి. అంటే టిడ్కో ఇళ్లకు మోక్షం, జగనన్న కాలనీలపై నిర్లక్ష్యం అనేది ఖాయంగా తేలిపోయింది. 2014-19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల పేరిట హడావిడి చేసింది. సరిగ్గా ఎన్నికల సమయంలో ఇంకా పూర్తికాని ఇళ్లలో కూడా గృహప్రవేశాలు చేసి సందడి చేశారు నేతలు. ఎన్నికల్లో అధికార మార్పిడి జరిగింది. టిడ్కో ఇళ్ల వ్యవహారంలో కూడా తేడా వచ్చింది. పూర్తి ఉచితంగా ఇళ్లను కేటాయిస్తామన్న జగన్.. వివిధ కారణాలతో టిడ్కో ఇళ్ల కేటాయింపుని పక్కనపెట్టారు. అపార్ట్‌మెంట్ల రంగులు మారిపోయాయి, కొన్నాళ్లు కరోనా రోగుల ఆలనా పాలనకు అవి ఆవాసాలుగా మారాయి. ఆ తర్వాత ఇళ్ల కేటాయింపులు జరిగినా.. అవి కూడా అరకొరేననే ఆరోపణలున్నాయి. అయితే టిడ్కో ఇళ్లు పక్కనపెట్టిన జగన్, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, వాటిలో నిర్మాణాలు మొదలు పెట్టారు. జగనన్న కాలనీల పేరుతో పెద్ద ఎత్తున ప్లాట్లు వేసి, నిర్మాణాలు చేపట్టారు. కొన్నిచోట్ల మాత్రమే నిర్మాణాలు పూర్తయి గృహప్రవేశాలు జరిగాయి. చాలాచోట్ల నిర్మాణాలు ప్రాథమిక దశలోనే ఉన్నాయి. ఇంకొన్ని చోట్ల అసలు పునాదులే పడలేదు. ఈ దశలో మళ్లీ ప్రభుత్వం మారింది. ప్రభుత్వం ప్రయారిటీ కూడా మారింది. జగనన్న కాలనీలను పక్కనపెట్టి, కూటమి ప్రభుత్వం టిడ్కో ఇళ్లపై ఫోకస్ పెడుతోంది. గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని జగన్ పట్టించుకోలేదని, జగన్‌పై నమ్మకం లేక హడ్కో రుణాలు కూడా రాలేదని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు హడ్కో రుణ మంజూరుకి సానుకూలత వ్యక్తం చేసిందని చెబుతున్నారు. రూ.2వేల కోట్ల అప్పు ఇచ్చేందుకు హడ్కో ముందుకొచ్చిందని, దాంతో టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందనేది టిడిపి అనుకూల మీడియా కథనం. రాష్ట్రవ్యాప్తంగా 1.17 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మించాల్సి ఉందని, రుణాలు మంజూరై, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వీటి నిర్మాణం మొదలవుతుందని అంటున్నారు అధికారులు.

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే ఆ క్రెడిట్ గత ప్రభుత్వానికి వెళ్తుందనేది కూటమి నేతల ఆలోచన. అందుకే కాలనీల వ్యవహారాన్ని ప్రస్తుతానికి పక్కనపెట్టారనుకోవాలి. అదే సమయంలో టిడ్కోఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలనుకుంటున్నారు. మొత్తమ్మీద ప్రభుత్వాలు మారడంతో ఇళ్ల నిర్మాణంలో వారి ప్రయారిటీలు కూడా మారిపోతున్నాయి. అంతిమంగా ప్రజలు వారి మధ్య నలిగిపోవాల్సి వస్తోంది.

ప్రజలకు అందుబాటులో శ్రీవారి హాస్పిటల్

- వ్యాధి నిర్ధారణ చేయడం శ్రీవారి హాస్పిటల్ డాక్టర్ల ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



డాక్టర్ వడ్లమూడి శిరీష



డాక్టర్ పయ్యావుల కృష్ణప్రసాద్

గత రెండు సంవత్సరాల క్రితం ఆత్మకూరు పట్టణ ప్రజల కోసం అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రారంభమైన 'శ్రీవారి హాస్పిటల్' మంచిపేరే సంపాదించుకుంటుంది. 24గంటలు ఎమర్జెన్సీ కేసులు చూడడం. ఉదయం 9 గంటల నుండి రాత్రి 9గంటల వరకు డాక్టర్ పయ్యావుల కృష్ణ ప్రసాద్, డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేయడంలో మంచిపేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారని పట్టణ ప్రజలు చెప్పుకోవడం విశేషం. సుగర్ కంట్రోల్లో లేని వారికి ఇన్సూలిన్ వాడేవారికి కొత్త మెడిసిన్ ద్వారా కంట్రోల్ చేయడం తమ హాస్పిటల్లో ప్రత్యేకంగా చూడడం జరుగుతుంది.



జ్వరంతోపాటు రక్త కణాలు పడిపోవుట అంతుచిక్కని జ్వరాలకు ప్రత్యేక చికిత్స అనేది అందిస్తుంది. పాము కాటు వల్ల విషయం ఎక్కిన వారికి వెంటనే విరుగుడు మందు ఇచ్చి ప్రాణాలు కాపాడడం జరుగుతుంది. పాముకాటు ఇరుగుటకు తమ వద్ద ప్రత్యేక మందు ఎల్లప్పుడూ స్టాక్ ఉంటుంది. గుండె సంబంధిత, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్యం అందిస్తూ ప్రత్యేక వైద్యం అందించడం జరుగుతుంది. పక్షవాతం రోగులకు 4 1/2 లో వెంటనే మెదడు రక్తనాళాలలో గడ్డ ఇంజక్షన్ ఇచ్చి రెండు, మూడు రోజులలో పూర్తి రికవరీ అవుతారు. మంచానికి పరిమితం కాకుండా కరెక్ట్ టైంలో కరెక్ట్ ట్రీట్‌మెంట్ దొరకడంతో రోగుల రికవరీ అవ్వడమే కాకుండా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫిట్స్, (మూర్ఛ వ్యాధి) వారికి ప్రత్యేక చికిత్స, సరైన మోతాదులో నీరు తాగకపోవడం, యూరిన్ వచ్చిన వెంటనే వెళ్లకుండా ఆపుకోవడం, బాత్రూములు శుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల ఎక్కువమంది ప్రజలు యూరిన్ ఇన్ఫెక్షన్‌లతో బాధపడుతున్నారు. వీటికి మన దగ్గర ప్రత్యేకమైన చికిత్స అందిస్తున్నాము. గుండె వేగంగా కొట్టుకుంటున్న పేషెంట్లకు వెంటనే స్పందించి హార్ట్‌ఎటాక్‌లు త్వరగా నిర్ధారణ చేసి సరిగా పండించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడడం జరిగింది.

ఫ్యామిలీ మెడిసిన్ విభాగం.. బిపి, సుగర్, థైరాయిడ్ సమస్యలకు ప్రత్యేక చికిత్స, డెంగీ, టైఫాయిడ్, చికెన్ గున్యా, కీళ్లవాత మనకు ప్రత్యేక చికిత్స ప్రోస్టేట్ సమస్యలకు, కిడ్నీ సంబంధిత ఇన్ఫెక్షన్, కిడ్నీలో రాళ్లకు యూరిన్ ఇన్ఫెక్షన్ సమస్యలకు చికిత్స సైనసైటిస్, ట్రాన్స్ లైటీస్, ఇఎన్‌టి సమస్యలకు చికిత్స, గుండెపోటు సమస్యలకు చికిత్స, ఫిట్స్, పక్షవాతమునకు సమస్యలకు చికిత్స విషం తాగిన వారికి, యాక్సిడెంట్ కేసులకు ప్రత్యేక చికిత్స, పాము, తేలు కాటు సమస్యలకు చికిత్స, చర్మవ్యాధుల సమస్యలకు చికిత్స అందుబాటులో కలదు.

ఊపిరితిత్తులు విభాగం.. దీర్ఘకాలిక దగ్గ, ఆయాసం, నిమ్ము, అస్తమా, (ఉబ్బసం) గురక సమస్య, టి.బి (క్షయ) అలర్జీ వైద్యం, శ్వాసకోశ సమస్యలు (సిఒపిడి, ఐఎల్‌డి) ఊపిరితిత్తుల సామర్థ్యం తెలిపే పరీక్ష ఛాతీనొప్పి, దగ్గినప్పుడు రక్తం పడుట. కరోనా(కోవిడ్) నెమ్ము పొగ తాగటం వల్ల వచ్చు సమస్యలు, ఇస్నోఫిలియా క్రిటికల్ కేర్, ఐసియు కేర్, ఆక్సిజన్, వెంటిలేటర్ ఎన్ఐవి సౌకర్యం, నిద్రరాని వారికి ప్రత్యేక చికిత్స ఛాతీలో నీరు, గాలి, చీము చేరిన వారికి చికిత్స కలదు.

కాగితంతో కళాకృతులు..



పలువురి ప్రశంసలు



కళాకృతులను చూపుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-సంగం

జాతిపిత మహాత్మా గాంధీ బోధనలను అనుసరిస్తూ తన సజనాత్మకతతో కాగితంతో కళాకృతులు ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. వథా కాగితం, అట్టముక్కలు, నూలు దారం పత్తితోపాటు వివిధ రకాల వ్యర్థ పదార్థాలను సేకరించి వాటితో అందమైన బొమ్మలను తయారు చేస్తున్న సంగం గ్రామానికి చెందిన జడ్పీ హైస్కూల్ విద్యార్థులపై ప్రత్యేక కథనం ..వివిధ గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన బాలలు సంగం జడ్పీ హైస్కూల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆరో తరగతిలో చేరిన తర్వాత విద్యాభ్యాసనికే పరిమితం చేయకుండా వివిధ అంశాల్లో ప్రోత్సహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు మాల్యాద్రి పర్యవేక్షణలో 6 నుండి 8వ తరగతి కి చెందిన సుమారు 300 మంది విద్యార్థులకు క్రాఫ్ట్ విభాగంలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలలో మహమ్మద్ ఇమ్రోజ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు. మహాత్మా గాంధీ చెప్పిన విధంగా వత్తి విద్యా బోధన ఇందులో ముఖ్యాంశంగా ఉంది.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మాత్రమే పిచ్చుకలు, వివిధ పక్షులు వాటి గూళ్ళు గురించి అవగాహన ఉంటుంది. బాల్యం నుంచి వాటిని గమనిస్తూ ఉంటారు. తమ మనోఫలకం మీద ముద్రించుకున్న ఆకారాలను వారు ప్రతిభతో యధాతథంగా తయారు చేస్తుండటం విశేషం. కుట్టు మిషన్ల వద్ద వినియోగించే దారాన్ని గట్టి అట్టకు చుట్టి ఉంటారు. అవి చిన్న చిన్న గొట్టాలుగా ఉంటాయి. వాటి సాయంతో పిచ్చుక గూడుని సష్టించిన విద్యార్థులు వాటిలో దారం దూది ఉపయోగించి పిచ్చుకల ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఇదేవిధంగా పుష్పగుచ్చాలు ఫోటో ఫ్రేమ్లు గహాలంకరణకు వినియోగించే సామగ్రిని తయారు చేస్తున్నారు. వాటితో తమ తరగతి గదుల్లో, గ్రంథాలయం లో అలంకరిస్తున్నారు.ప్రతిరోజూ ఒక పీరియడ్ వంతున ప్రత్యేకంగా సమయం కేటాయిస్తున్నారు. విద్యార్థులు తొలుత వివిధ రకాల రంగుల కాగితాలు, అందుబాటులోని వ్యర్థాలను ఖర్చు లేకుండా సేకరిస్తున్నారు. వాటితో వివిధ కళాకతులను రూపొందించేందుకు శిక్షణ పొందుతున్నారు. తొలుత కాగితాలు వ్యర్థ పదార్థాలను విద్యార్థులు వారి ఇష్టానుసారం కత్తిరిస్తారు. ఆ తరువాత వాటిని క్రమబద్ధం ఆకతుల రూపురేఖలు వచ్చేలా మెలకువలు నేర్చుకుంటున్నారు. ఈ ప్రక్రియ ద్వారా బాలల మానసిక ఒత్తిడికి దూరమవుతున్నారు. బొమ్మల తయారీలో ఉల్లాసంగా గడుపుతున్నారు. ఫలితంగా మిగిలిన సమయంలో పాఠ్యాంశాలు నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రతి సంవత్సరం ఒకరోజు వారు రూపొందించిన బొమ్మలతో కొలువును నిర్వహిస్తూ ప్రతిభావంతులకు బహుమతులు అందిస్తున్నారు.సంగం లోని బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సుమతి పోషక అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పప్పు దినుసులు, కూరగాయల వలన కలిగే ప్రయోజనాలపై డైనింగ్ హాల్ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి పప్పు దినుసులు, కూరగాయల తో అంబేడ్కర్ ,జాతీయ పక్షి నెమలి ఆకతులను వేశారు. పోషకాహారం తీసుకోవడం వలన ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



కాగితాలతో పూలు వేసిన దృశ్యం



మీ సేవలందేనా..!

పజాశక్తి-మర్రిపాడు:ప్రజాసేవలో ప్రధాన భూమిక పోషించిన మీసేవా కేంద్రా లు దయనీయంగా మారాయి.పలురకాల ధ్రువీకరణ పత్రాలు,బిల్లుల చెల్లింపులు వంటి మరెన్నో సేవలను ప్రజలు మీ సేవాకేంద్రా ల ద్వారా పొందేవారు.గత ప్రభుత్వం వీటిని తొలిగించి సేవలను నిలిపివేసింది..రైతులు, విద్యార్థులు, యువత ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడం కరెంట్ బిల్లులు చెల్లింపులు వంటి పలు రకాల సేవలు పోదేందుకు మీసేవ కేంద్రా లు ఎంతో ఉపయోగపడ్డాయి.కేంద్రా లలో నిర్వాహకులు ఉదయం 8గంటలు నుండి రాత్రి 9గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించేవారు.నిత్యం వంద లాదిమంది ప్రజలు మీ సేవ కేంద్రా ల ద్వారా ప్రభుత్వ సేవలను పొందే వారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీసేవ కేంద్రా లను రద్దు చేసి గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించా లని నిర్ణయం తీసుకుంది.సచివాలయం ద్వారా ఆన్లైన్ సేవలు అందించే ప్రక్రియలో జాప్యం జరిగింది .అనంతరం మీసేవ కేంద్రా లు కొనసాగుతూ వచ్చాయి. మీసేవ కేంద్రా ల ద్వారా 1బి, అడంగల్ పంపిణీని ప్రభుత్వం నిలిపి వేసింది వీటిని కూటమి ప్రభుత్వం మరలా పునరిద్ధరిస్తుందా లేదా అనేది సందిగ్ధంగా మారింది.టీడీపీ ప్రభుత్వ హయాంలో మండలంలో ఆరు మీసేవ కేంద్రా లు ఉండగా ప్రజలు సద్వినియోగం చేసుకోగా అవి మూతపడ్డాయి .వీరు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటు సేవలందించే వారు.

రైతులకు కీలకం..

బ్యాంకుల్లో పంటరుణం తీసుకోవాలన్న, సరిదిద్దుకోవాలన్న,1బి అడంగల్ రైతులకు ఎంతో కీలకం. సచివాలయాల్లో సర్వర్ సమస్య ఉన్నచో రైతులు అవస్థలు పడాల్సి వస్తుంది. అవసరమైన సేవలను మీ సేవ కేంద్రా ల్లో నిలిపివేయడంతో రైతులు సచివాలయానికి వెళ్లేలా ప్రభుత్వం చేసింది.కీలకమైన ఆధార్, మీ భూమి పోర్టల్, బియ్యం కార్డు, ఓటర్ కార్డు, విద్యుత్ బిల్లులు,వంటి సేవలను సచివాలయాలకు మళ్లించారు.ప్రస్తుతం అడంగల్,1బి సేవలు నిలిచిపోయాయి.













గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా ఆగస్టు నుంచి సెప్టెంబర్ 18వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం జరుగుతుంది. ఈ అవకాశాన్ని రైతులు పశువులకు వచ్చే వ్యాధులను గమనించి వ్యాధి నివారణకు రైతులు గాలికుంటు వ్యాధి టీకాలను ఉపయోగించుకోవాలని. పశువుల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డాక్టర్ ఎస్ జయచంద్ర ఆత్మకూరు సహాయ సంచాలకులు పశుసంవర్ధక శాఖ ఏరియా వెటర్నరీ హాస్పిటల్ వారు అన్నారు.





గాలి గుంటు వ్యాధి లక్షణాలు....
తీవ్రమైన జ్వరం, నీరసం..
కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం
శూడి పశువులు ఈసుకపోవడం
ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడం.
వ్యాధి వలన కలిగే నష్టాలు....
పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం..-
రైతుకు ఆర్థిక నష్టం
పాలు తాగే దూడలలో మరణాలు
వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవడం
పశువుల్లో గాలికుంటు వ్యాధి టీకాల వలన కలిగే లాభాలు...
వ్యాధి సోకిన పాడిపశువుల్లో జగ్గయ్య పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చు. వ్యాధి సోకిన మగ పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా నివారించవచ్చు.దూడల్లో మరణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుంది.గుర్తింపునకు చెవి పోగు వేయడం ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేపడుతుంది..
బ్రూ సెల్లోసిస్ వ్యాధికి చికిత్స లేదు. టీకాలు ఒక్కటే మార్గం.. వ్యాధి లక్షణాలు..జ్వరం, బలహీనత, చూడి ఆఖరి దశలో గర్భాస్త్రం మాయ వేయడం. గర్భస్త్రాలు శూడు నిలవకపోవడం.. మగ పశువుల్లో వృక్షణాల వాపులు , కీళ్ల వాపు వందత్వం వ్యాధి వ్యాప్తి...ఈ వ్యాధి సోకిన పశువుల గర్భస్త్రాలు. మాయ, పాల ద్వారా ఇతర జంతువులకు వ్యాపిస్తుంది..వ్యాధి సోకిన పశువులు నుండి మనుషులకు సోకుతుంది.

నివారణ, నియంత్రణ : 4-8 నెలల వయసు గల పెయ్యా దూడలకు తప్పనిసరిగా టీకా వేయించాలి.పాలను ఎప్పుడు మరిగించి ఉపయోగించుకోవాలి. వ్యాధిగ్రస్త పశువులు మిగిల్చిన మేత గర్భాస్త్రావ మట్టు మాయ పిండాలను గొయ్యి తీసి బూచిపెట్టాలి..ఈ విధంగా వ్యాధులు వచ్చిన పశువులకు సరైన చికిత్స పొందితే గేదె ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

రాయితీ పరికరాలు అందేనా..!

- స్వయంగా కొనుగోలు చేయలేక రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మెట్టప్రాంతం కావడంతో భూగర్భ జలాలు కూడా అంతంత మాత్రమే. ఈ నేపథ్యంలో బిందు సేద్యం ఎంతగానో ఉపయోగ పడుతుంది. డ్రిప్పు, స్ప్రింకర్లు ఉపయోగించడం ద్వారా అన్ని మొక్కల వేళ్ల దగ్గర గొట్టాల ద్వారా చుక్క చుక్క నీరు పడుతుంది. దాంతో పొలమంత ఒకేసారి తడుస్తుంది. స్ప్రింకర్లు వాడటం వల్ల గొట్టాల ద్వారా నీటిని విరజిమ్ముతూ మొక్కలను తడుపుతుంది. నీటిని ఆదా చేసి లాభసాటి సేద్యానికి సూక్ష్మ సేద్య పరికరాలు ఎంతో దోహదపడతాయి. మండలంలో గత ప్రభుత్వ హయాంలో చాలామంది రైతులు బిందు సేద్యం వినియోగిస్తూ మిర్చి, ప్రత్తి, బొప్పాయి ఉద్యాన పంటలు పండిస్తూ అధిక దిగుబడులు సాధించేవారు. ఎక్కువ మంది రైతులు బిందు తుంపర సేద్యం పరికరాలను ఏర్పాటు చేసుకుని తక్కువ నీటితో ఎక్కువ పంటలు సాగు చేసేందుకు ప్రభుత్వం రాయితీ పథకం అమలు చేసి రైతులను ప్రోత్సహించింది. అయితే ఐదేళ్ల ప్రభుత్వం బిందు తుంపర సేద్యం పరికరాలు నిలిపివేయడంతో ఆ వసతి ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దాంతో రైతులు పంటల సాగులో అష్టకష్టాలు పడుతున్నారు. రబీలో ఆరుతడి పంటలను సాగు చేయాలంటే బిందు తుంపర పరికరాలు అవసరం అని రైతులు చెప్పుకొచ్చారు. నీటి ఆదా





తక్కువ వాలు బీడు భూములకు చాలా ఉపయోగం. మనకు అనుకూలంగా వాడుకోవచ్చును. భూమి కోత ఉండదు. భూమిని చదును చేయవల్సిన అవసరం లేదు. అన్నిరకాల నేలలకు అనుకూలమైనది. నీటి ఆదా, తక్కువ విద్యుత్‌తో ఎక్కువ పొలానికి నీటి తడులు అందించవచ్చని రైతులు పేర్కొన్నారు. బిందు తుంపర సేద్య పరికరాలు అందుబాటులో లేకపోవడంతో నీరున్నా పంటలు పండించ లేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

90 శాతం రాయితీ.. గతంలో ఐదు ఎకరాల లోపు విస్తీర్ణం కలిగిన ఎస్‌సి ఎస్‌టి రైతులకు 90 శాతం రాయితీతో బిందు తుంపర సేద్య పరికరాలను ప్రభుత్వం సరఫరా చేసింది. రైతు భాగస్వామ్యంగా ఎపిఎంఐపికి చెల్లించాల్సి ఉంది. గత ప్రభుత్వం పరికరాల ఐదేళ్లుగా అందించలేదు. ప్రయివేటుగా సూక్ష్మసేద్య పరికరాలు పైపులు కొనుగోలు చేయాలంటే రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారు. రాయితీలతో అందించే పరికరాలు వల్ల రైతులకు భారం ఉండదు. బిందు సేద్యంతో ఖర్చు తక్కువ నీటిని వధా చేయకుండా పంటలకు తడులు పెట్టేందుకు రైతులకు పని భారం తగ్గుతుంది. కూటమి ప్రభుత్వంలో డ్రిప్పులు, స్ప్రింకర్లు అందిస్తుందని రైతులు ఎదురు చూస్తున్నారు.

సంగం బ్యారేజీ

పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-సంగం

నెల్లూరు జిల్లాకే తల మానికం సంగం బ్యారేజీ.సంగం బ్యారేజీ నుంచి జిల్లాలో సుమారు ఐదు లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తారు.ప్రకృతి సౌందర్యం గా ఉండే సంగం బ్యారేజీ వైపు ప్రభుత్వం దృష్టి సారిస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందు తుంది.గతేడాది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంగం బ్యారేజీను ప్రారంభించారు. బ్యారేజీ ప్రారంభ సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బ్యారేజీను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. దక్షిణాసియా ఖండంలోనే ఇప్పటికీ ప్రసిద్ధి గాంచిన ఆనకట్ట సంగం ఆనకట్ట గా జలవనరుల శాఖ అధికారులు చెబుతుంటారు. పెన్నా నది జలాలను సముద్రంలో కలపకుండా సద్వినియోగం చేసుకునేందుకు 1882-85 మధ్య కాలంలో సంగం వద్ద పెన్నా నది అడ్డుగా 1242 మీటర్ల పొడవైన ఆనకట్టను బ్రిటిష్ వారు నిర్మించారు.ఆనకట్ట నిర్మించి138 ఏళ్ళు అవడం తో సంగం పెన్నానది పై 1200 మీటర్ల పొడవైన బ్యారేజి ను నిర్మించారు.ఆనకట్ట కు బ్యారేజి లకు మధ్య సుమారు 250 ఎకరాల విస్తీర్ణంలో నీటి నిల్వ ఉంది.దాంతో ఎటు చూసినా జల సౌందర్యం అలరారుతూ ఉంటుంది. ఈ అందాన్ని సమీపంగా తిలకిం చెందుకు వీలవుతుంది. సంఘం ఆనకట్ట ప్రారంభ స్థానం నుంచి బ్యారేజీ వరకు రహదారులు గొర్లు కట్ట




సంగం బ్యారేజీ

అందుబాటులో ఉండడంతో సందర్శకులు విరివిగా వస్తుం టారు. బ్యారేజీ ప్రారంభ స్థానంలో పచ్చదన ంతో శోభాయ మానంగా ఉంది. ఈ ప్రాంత ంలో కాసేపు సేదదీరితే ఉల్లాసభ రితంగా ఉంటుంది. బ్యారేజీ నుంచి కావలి కాలువ కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలవ లకు సాగునీటి సరఫరా చేసే సంయుక్త కాలువ గట్టున ఏర్పాటుచేసిన మినీ పార్కు సుందరంగా అందరిని ఆకట్టుకుంటుంది.

జిల్లా కేంద్రానికి 32 కిలోమీటర్ల దూరంలోనే సంఘం బ్యారేజీ ఉంది. నెల్లూరు - ముంబై జాతీయ రహదారికి అనుసంధానంగా ఉంది. తిరుమల తిరుపతికి వెళ్లేందుకు సమీప దారి. జాతీయ రహదారికి ప్రత్యామ్నాయ మార్గం. పర్యాటక రంగం పరుగులు తీయాలంటే బ్యారేజీ ఆనకట్ట మధ్య ఘాట్లు నిర్మించాలి. అతిథి గృహం నిర్మిస్తే వసతి ఉంటుంది. బోటు షికారు ఏర్పాటు చేస్తే ఆనందాన్నిస్తుంది. పొర్లు కట్టపై రక్షణ కల్పించాలి. పచ్చదనం పెంచేం దుకు చర్యలు చేపట్టాలి. మోడల్ హౌస్ నిర్మిస్తే ఆనకట్ట వివరాలు సులభంగా తెలుస్తాయి.

బాలల కోసం ప్రత్యేకంగా పార్కు ఏర్పాటు చేస్తే వినోదమే వినోదం. సంగమేశ్వరా లయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివద్ధి చేస్తే భక్తుల రాక పెరుగు తుంది.సంగం బ్యారేజి ను జాతీయ రహదారికి అనునసందానం చేయాలి.సంగం బ్యారేజీ వద్ద పెన్నానది అందాలను తిలకించి పులకించే పర్యాటకులకు సదుపాయాలు నామమాత్రంగా కూడా లేనందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండే ఎండల నుండి కాపాడు కునేందుకు కనీసం నీడలేదు తాగేందుకు నీటి వసతి లేదు. ఎంతో ప్రసిద్ధిగాంచిన సంఘం బ్యారేజీను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే సంఘం మండలం తో పాటు చుట్టుపక్కల మండలాలు కూడా ఎంతో అభివద్ధి చెందుతాయని గ్రామ స్తులు కోరుతున్నారు.



మత్స్యకార భరోసా గిరిజన మత్స్యకారులకు వర్తింప చేయాలి

ప్రజాశక్తి-సంగం: మండలంలోని చెర్లో వంగల్లు పంచాయతీ యానాది కాలనీలో గురువారం యానాదులతో ముఖాముఖి అనే కార్యక్రమం ద్వారా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1500 కాలనీలు ఉన్నాయని, వాటిలో నాలుగు లక్షల మంది యానాది సామాజిక వర్గానికి చెందిన వారు ఉండగా అందులో 1,80,000 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఇంత మంది యానాది సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నప్పటికీ రాజకీయంగా అభివృద్ధి చెందలేకపోతున్నారు ఆవేదన చెందారు.ముఖ్యంగా దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న యానాదుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కనిగిరి రిజర్వాయర్ పరిధిలో చేపల వేట చేస్తున్న తమకు సొసైటీ సభ్యత్వం ఇప్పించాలని కోరారు.కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజాప్రతినిధులు యానాది కాలనీలలో సందర్శించి యానాదులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారే తప్ప వారిని గుర్తించటం లేదని ఆవేదన చెందారు. కార్యక్రమంలో మాకాని రవీంద్రబాబు, ఉష, స్థానిక నాయకులు ్ల శీనయ్య,్ల శీనయ్య, వెంటేశ్వర్లు, కృష్ణయ్య, ఇండ్ల ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు

మీకు అండగా మేమున్నాం.. సిపిఎం నేతల హామీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని చింత చెట్ల కాలనీ వాసులకు సిపిఎం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని ఆపార్టీ నేతలు హామీ ఇచ్చారు.కొలగాని సత్రంగా పిలవబడే చిత్త చెట్ల ప్రాంతంలో గత 70 ఏళ్లుగా తాము నివసిస్తున్న ఇళ్లను ఖాళీ చేయాలని దేవాదాయ శాఖ అధికారులు తెలపడంతో వీరు తమ బాధను సిపిఎం నేతలకు తెలపడంతో వారు ఈరోజు ఈ ప్రాంత వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాస్తవ పరిస్థితిని వీరి సమస్యను నేతలు తెలుసుకున్నారు.. కాలనీ వాసుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత నేతలు మాట్లాడుతూ గత 70 ఏళ్లకు పైగా నివసిస్తున్న మీ ఇళ్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయిలో తాము అండగా ఉంటామని కానీ ముందుగా మీ అందరు ఒకే తాటిపైకి వచ్చి సంఘటితంగా ఉండాలని ఈ సమస్యకు మద్దతుగా వచ్చే ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తూ అందరిని కలుపుకొని మీకోసం మేము పోరాటం చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, నెల్లూరు జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి లక్ష్మీపతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సందాని, నాగేంద్ర, దేవరకొండ శ్రీనివాసులు, నజీర్ బాషా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


మర్రిపాడులో పాడి..కష్టాల జోడి..

..రైతులకు ప్రభుత్వం రిక్తహస్తం
..తగ్గిపోతున్న పాల ఉత్పత్తి
..పశుగ్రాస క్షేత్రాలు మాయం..పథకాలు దూరం

ప్రజాశక్తి-మర్రిపాడు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో వర్షాలు అరకొరగా పడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా విత్తు అంతంతమాత్రంగానే పడింది. ఈ నేపథ్యంలో పాడి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పచ్చి గడ్డి దొరకని పరిస్థితి. పశుగ్రాసం కొరతతో మూగ జీవాలు బక్క చిక్కిపోతున్నాయి.. దీని ప్రభావం వల్ల పాల ఉత్పత్తి పై తీవ్రంగా పడింది. కరువు పరిస్థితులు నెలకొన్న ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పొచ్చు. వివరాల్లోకెళ్తే...

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వ్యవసాయం తర్వాత కీలకమైనది పాడి పరిశ్రమ.. సాగు గిట్టుబాటు కానీ పరిస్థితుల్లో 60 శాతం మంది పాడి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లాలో నాలుగైదు లక్షల మంది



దూర ప్రాంతంలో మేత మేస్తున్న గేదెలు

పాడి రైతులు ఉన్నారు. వాడి పరిశ్రమలకు సంబంధించిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం క్రమంగా మంగళం పాడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో పాలిచ్చే పశువులు దాదాపు లక్ష పై మాటే. 75 వేల పశువులు మాత్రమే పాలిస్తున్నాయి. జిల్లాలో లక్ష పైగా ఉన్నట్లు చెబుతున్న అందులో 50 శాతం పశువులు పాలిచ్చేవి ఉన్నాయి.

తగ్గిన ఆదరణ..

పాడి రైతుల ప్రయోజనార్థం అమలు చేసిన పథకాలన్నీ ఒక్కొక్కటిగా మాయమయ్యాయి. ఇప్పటికే గోకులం పథకం రద్దయింది. ఉపాధి హామీ నిధుల చెల్లింపులు ఆపేశారు. రాయితీపై అందించే పాతర గడ్డిని పక్కన పెట్టేశారు. ప్రస్తుతం బీమా పథకంలోనూ మార్పులు తెచ్చి ప్రీమియంలో కొంత భారాన్ని రైతుపై మోపారు. గతంలో పాతర గడ్డి దాన వివిధ రకాల గడ్డి విత్తనాలను రాయితీపై అందించింది. ఈ గడ్డిలో పోషకాలు ఎక్కువగా ఉండడంతో పాల ఉత్పత్తి పెరిగేందుకు దోహదపడేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించకపోవడంతో పాడి ఉత్పత్తిని సరిగా కాపాడుకోలేని పరిస్థితి రైతులకు దక్కింది.

మెట్ట రైతులకు పాడే ఆధారం..

జిల్లాలోని మెట్ట రైతులకు పాడే జీవనాధారమైంది. మెట్ట ప్రాంతాలైన అనంతసాగరం, మర్రిపాడు, ఉదయగిరి, సీతారాంపురం, దుత్తలూరు, వరికుంటపాడు, వింజమూరు తదితర మండలాల్లో పాడి పరిశ్రమను ఎక్కువగా రైతులు చేస్తున్నారు. ఈ తరుణంలో ఆ పశువులకు మేతను కూడా అందించలేని పరిస్థితి నెలకొంది. కారణం వర్షాధారం లేకపోవడం. వ్యవసాయ పంటలకు సాగునీరు అందించలేని తరుణంలో పాడితో జీవనం సాగిస్తున్నారు. అలాంటి తరుణంలో వరుణుడు కరుణించకపోవడంతో మేతను కూడా అందించలేక పశువులను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరిగడ్డి ధర కూడా విపరీతంగా పెరిగిపోతున్నడంతో మరో గత్యంతరం లేక అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. వాడిని నమ్ముకున్న రైతులు కూడా వీధిని పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా మండల పరిధిలోని మర్రిపాడు మండలంలో చినమాచనూరు ఖాదర్పూర్, నందవరం, రామానాయుడుపల్లి, బూదవాడ, పెగళ్లపాడు, బ్రాహ్మణపల్లి, కంప సముద్రం, ఇర్లపాడు, సింగనపల్లి, కదిరినాయుడుపల్లి, మర్రిపాడు, తదితర పంచాయతీల్లో ఎక్కువగా పాడి పరిశ్రమ మీదే ఆధారపడి రైతులు జీవనం సాగిస్తున్నారు. అలాంటి తరుణంలో పశు వులను కాపాడేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వాటికి వ్యాధులు ప్రబలితే నయం చేయడానికి పశు సిబ్బంది కూడా సహకరించక పోవడంతో వారి పరిస్థితి వర్ణాతీతమైంది. గ్రామాల్లోని పశువులకు తగు పశువైద్యశాలలు కూడా కరువు అవడంతో భరించలేని పరిస్థితుల్లో రైతులు కాలం గడపాల్సిన దుస్థితి నెలకొంది. అందువలన నూతన ప్రభుత్వం పాడి రైతులకు పలు పథకాలను అమలు చేసి పాల ఉత్పత్తిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పశు రైతులు కోరుతున్నారు.

పొదుపు మహిళలకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-సంగం

స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం విజయలక్ష్మి లఖ్ పతి దిది కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పొదుపు మహిళలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపన్యాసాన్ని లైవ్ ద్వారా వినిపించారు.ఈ సందర్భంగా లఖ్ పతి దిది కార్యక్రమానికి ఎంపికైన పొదుపు మహిళలకు సర్టిఫికెట్స్ అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచి రమణమ్మ, ఎంపీపీ పద్మావతమ్మ, బిజెపి ,టిడిపి, జనసేన నాయకులు పాల్గొని పొదుపు మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. అదేవిధంగా 217 సంఘాలకు 12 కోట్ల 62 లక్షల 50వేల రూపాయలు బ్యాంకు లీకేజీ రుణాల చెక్కును పొదుపు మహిళలకు అందజేశారు.స్వయం సహాయక బందాల ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలను లక్షాధికారులు చేయడమే ప్రధానమంత్రి లక్ష్యమని అన్నారు. పొదుపు మహిళలకు జీవనోపాధి కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకొని లక్షాధికారులను చేసేందుకే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు కాకు విజయలక్ష్మి ,టీడీపీ నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి, షేక్ బాబు, జనసేన నాయకులు ఆనందరావు, భాస్కర్, పొదుపు సభ్యులు పాల్గొన్నారు.

రెండుతరాలుగా ప్రభుత్వ ఉద్యోగులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు గ్రామంలో ఒకే కుటుంబంలో వరుసగా రెండు తరాలుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. వారి కష్టానికి ఫలితం దక్కింది. తొలుత వారిది పేద కుటుంబం ఆ కుటుంబ యజమాని కలిశెట్టి చెంచయ్య ఇతర ప్రాంతాలకు వెళ్లి కాయకష్టం చేసి తన ముగ్గురు కుమారులను చదివించారు. తండ్రి కష్టాన్ని చూసి ముగ్గురు కుమారులు కష్టపడి చదివారు. చదివింది ప్రభుత్వ పాఠశాల అయినా ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఊరిలో ముగ్గురిలో పెద్ద కుమారుడు నారాయణ ఆదాయపుపన్ను శాఖలో రెండవ కుమారుడు వెంకటరమణయ్య ప్రధానోపాధ్యాయుడి గా మూడో కుమారుడు శివరాం స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వీరు ముగ్గురు విశ్రాంత ఉద్యోగులుగా ఉన్నారు.

చెంచయ్య రెండవ కుమారుడు వెంకట రమణయ్య కూడా తండ్రి బాటలోనే నడిచారు. తన ముగ్గురు కుమారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించారు. వీరు కూడా తండ్రి ఆశయానికి అనుగుణంగా కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. పెద్దకుమారుడు రవీంద్రకుమార్ ఉపాధ్యాయుడుగా, రెండవ కుమారుడు రాజేంద్రకుమార్ ఉపాధ్యాయుడిగా, మూడో కుమారుడు రఘు డిస్కం ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు. రెండో కుమారుడి రాజేంద్రకుమార్ భార్యకూడా ఉపాధ్యాయినిగా



పని చేస్తున్నారు. ఇలా ఒకే కుటుంబం నుంచి ఇంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం విశేషం.

మాది సామాన్య కుటుంబం

వెంకట రమణయ్య విశ్రాంత ఉపాధ్యాయులు

మాది సామాన్య కుటుంబం. మా తండ్రి చెంచయ్య కాయకష్టం చేసి మా ముగ్గురు అన్నదమ్ములను చదివించారు. ఆయన కష్టాన్ని గుర్తించాం. రాత్రి పగలు కష్టపడి చదివి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాం. నేను అదే లక్ష్యంగా తీసుకున్నా. మా ముగ్గురు కుమారులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. పిల్లల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపెడితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఉపాధ్యాయుడిగా పని చేస్తూ నా పిల్లలతో పాటు అనేకమందిని ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చిదిద్దాను.

తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది..

రాజేంద్ర కుమార్ ఉపాధ్యాయుడు..

తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది. చదివింది ప్రభుత్వ పాఠశాలే అయినా మా తల్లిదండ్రులు అనుక్షణం మా ముగ్గురు అన్నదమ్ములను వెన్నుతట్టి ప్రోత్సహించడం వల్లే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలిగాం అన్నారు. ప్రతిఒక్కరూ కష్టపడి చదివితే విజయం సాధిస్తారు. మా పిల్లలను కూడా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యముతో చక్కగా చదివించు కుంటున్నాం. వారు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేస్తాం.



ఘనంగా వనమహోత్సవం

ప్రజాశక్తి-సంగం

ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని గాంధీ జన సంఘం జెడ్‌పి హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోషల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఏ.మల్లికార్జున రావు స్రేడ్‌సేవా సంస్థ. అధ్యక్షులు వాగాల శ్రీహరి పాల్గొన్నారు. వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి హైస్కూల్ ప్రాంగణంలో సుమారు 100 మొక్కలను ఫిట్టింగ్ చేసి ప్లాంటేషన్ చేశారు. పై కార్యక్రమాన్ని పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్స్ పెంచలమ్మ, లావణ్య ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్‌రెడ్డి, ఎస్ఎఫ్ డిఆర్ఒ సౌజన్య, బీట్ సిబ్బంది దొరసానమ్మ, ప్రజా ప్రతినిధులు, టీచర్స్, పిల్లలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. పై కార్యక్రమాన్ని విజయవంతంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పచ్చదనం పరిశుభ్రంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణ రహిత ప్రదేశ్‌గా రూపొందించుకోవాలని ఎస్ఎఫ్ రేంజ్ ఆఫీసర్ మల్లికార్జునరావు తెలియజేశారు. పై కార్యక్రమంలో పిల్లలు ప్రజాప్రతినిధులు సోషల్ ఫారెస్ట్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేయించారు. సంస్థ అధ్యక్షులు వాగాల శ్రీహరి మాట్లాడుతూ పై కార్యక్రమాన్ని ట్రీ ప్లాంటేషన్ ని పెన్సింగ్ వేసి ప్రతిరోజూ వాటి సంరక్షణ బాధ్యతను పాఠశాల కమిటీ, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులకు అప్పగించాలన్నారు. వాటిని సంరక్షణ చేసి క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ పర్యావరణ పరిరక్షణ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మహోత్సవ కార్యక్రమాన్ని తామంతా పాల్గొని క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా అవతరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ముగించుకొని రాబోయే రోజులలో సంస్థ ఆధ్వర్యంలో ఇంకా కొన్ని వందల ట్రీ ప్లాంటేషన్ చేయాలని నిర్ణయించామని తెలిపారు.